సమాజం గర్వించదగిన వ్యక్తి ఓబన్న

నవతెలంగాణ-నర్సంపేట

సమాజం గర్వించదగిన వ్యక్తి ఓబన్న అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పాకాల రోడ్డులో ఓబన్న 218వ జయంతికి ఎమ్మెల్యే హాజరైయ్యారు. ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డెర సంచార జాతికి చెందిన ఓబన్న కర్నూల్ జిల్లా రేనాటి ప్రాంతంలో జన్మించారన్నారు. బ్రిటీషు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో అనేక ఘర్షణలు చోటు చేసుకున్నాయన్నారు. నాడు ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి చేపట్టిన సాయుధ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగా వడ్డెర ఓబన్న పోషించిన పాత్ర వీరోచితమన్నారు.ఆయన ఆశయాలను వడ్డెరులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, బీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఓర్సు అంజలి, కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది కొడిదెల సంజయ్‌కుమార్, గుంటి వీరప్రకాష్, తోకల శ్రీనివాసరెడ్డి, తుమ్మలపాటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



అన్నారం దర్గా ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ యాకూబ్ షావలీ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 16, 17, 18తేదీల్లో నిర్వహించనున్న నేపథ్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం దర్గా ముజావర్‌లు ఎమ్మెల్యే నాగరాజును పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు వెంకట్ రెడ్డి, నాయకులు మోటపోతుల సారంగపాణి, అన్నారం షరీఫ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గొడుగు రమేష్, పర్వతగిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగు వినయ్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొక్కల ప్రమోద్, అన్నారం గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజబాబు, మధు, రవి, భాస్కర్, యాకయ్య, చెడుపాక ప్రభాకర్, అన్నారం యాకూబ్ షావలి దర్గా షరీఫ్ ముజావర్లు యాకూబ్ పాషా, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



బిట్స్ కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నర్సంపేట

బిట్స్ కళాశాలలో సంక్రాంతి వేడుకల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల రంగు రంగుల ముగ్గులను వేశారు. ఆకర్షణీయమైన, ఆలోచింపజేసే సంక్రాంతి పండుగ ముగ్గులను వేసి విశిష్టతను చాటి చెప్పారు. విద్యా సంస్థల అధిపతి డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ముగ్గులతో సృజనాత్మకతను చాటు కున్నారన్నారు. సంక్రాంతి పండుగ అందరి ఇండ్లల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనపర్చిన పలువురు విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్.హరిహరన్, ఎంబీఏ ప్రిన్సిపాల్ ఎల్.సంపత్, ఫార్మసీ ప్రిన్సిపాల్ శ్యామ్‌సుందర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల భానురేఖ తదితరులు పాల్గొన్నారు.



కౌటిల్య స్కూల్లో ముగ్గుల హరివిల్లు

నవతెలంగాణ-వరంగల్

సంక్రాంతి వచ్చింది తుమ్మెద సరదాలు తెచ్చింది తుమ్మెద అంటూ సంక్రాంతి ముగ్గులు గొబ్బెమ్మలను పేరుస్తూ కౌటిల్య విద్యార్థినీలు పాఠశాల ఆవరణాన్ని ముగ్గులతో హరివిల్లు నింపారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కోడం సబిత అధ్యక్షతన వహించగా కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముగ్గులు గొబ్బెమ్మలు మన సంస్కృతి సాంప్రదాయాలు అన్నారు. శీతాకాలంలో సంక్రాంతి ముగ్గులు ప్రత్యేకపాత్ర పోషిస్తాయని, సంక్రాంతి పిండి వంటలు అందులోని ఔషధ విటమిన్లు శరీరాన్ని సమతుల్యం చేస్తాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు సబిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి భవిష్యత్ తరాలకు పండగల ప్రాశస్త్యం గురించి తెలుపేందుకు తమవంతు పాత్ర పోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



అరవింద పబ్లిక్ స్కూల్లో రంగవల్లుల పోటీలు

నవతెలంగాణ-సంగెం

42వ డివిజన్ రంగశాయిపేటలోని అరవింద పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం రంగవల్లుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన రంగులతో ముగ్గులను వేసి పాఠశాల ఆవరణాన్ని శోభాయమానం చేశారు. పండుగల విశిష్టతను తెలిపే సందేశాత్మకమైన రంగవల్లులే కాకుండా రకరకాల చుక్కల ముగ్గులు, రథం ముగ్గులు వివిధ రకాల డిజైన్లతో కూడిన ముగ్గులను వేశారు. ఉత్తమ ముగ్గులను వేసిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రదానం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు పండుగ విశిష్టతను తెలుసుకునేలా ఇలాంటి చక్కని రంగవల్లులను వేసి తమ సృజనాత్మకతను చాటుకోవడం అభినందనీయమన్నారు. ప్రతిఏటా పాఠశాలలో విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు కె అశ్విని, ఏ నర్మద, దివ్యశ్రీ, యాస్మిన్, స్వప్న, రజిత, ఆఫ్రిన్, సిమ్రాన్, సుస్మిత, స్పందన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సెయింట్ మేరీ హై స్కూల్లో సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-రాయపర్తి

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కాట్రపల్లి సెయింట్ మేరీ హైస్కూల్లో శనివారం సంక్రాంతి పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు భోగి మంటలు, రంగ వల్లులు వేసి వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థుల సాంప్రదాయ వేషధారణలు చూపరులను మంత్రముగ్ధుల్ని చేశాయి. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ సిబిపాల్ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మన సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తుండేలా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సంస్కృతీ, సంప్రదాయాల కలయికే సంక్రాంతి అని వివరించారు.సెయింట్ మేరీ హైస్కూల్లో నాణ్యమైన విద్య, క్రమశిక్షణతో పాటు సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు తెలియజేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ రవీనారాజ్, వెంకటరెడ్డి, వేముల రమేష్, కే సోమన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల లక్ష్మీనారాయణ గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యతో బాధ పడుతున్న క్రమంలో వరంగల్‌లోని కేఎంసి హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో గోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున శనివారం ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి ఆయనకు మనో ధైర్యం కల్పించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

ఆదివారం జనవరి 12, 2025

ఐనవోలు దేవస్థానం చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కమ్మగాని ప్రభాకర్‌ను శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పర్వతగిరి మండల కాంగ్రెస్ నాయకులు హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లా డుతూ కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తగిన గుర్తింపునిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరి వెంకటరెడ్డి, అన్నారం షరీఫ్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు రమేష్, యూత్ అధ్యక్షుడు వినయ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, బూత్ కన్వీనర్ మోహన్‌నాయక్, రాజబాబు, మధు, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి 'కొండా'పై వేటు తప్పదా..?

ప్రజల్లో అసంతృప్తి

ఎమ్మెల్యేలతో సమన్వయం కరువు

శాఖపై పట్టు లేకపోవడం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై వేటు తప్పదా ? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఏఐసిసి కార్యదర్శి కెసి వేణుగోపాల్ హైద్రాబాద్‌కు వచ్చిన సందర్భంగా జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిసింది. రాష్ట్ర మంత్రి వర్గంలో ముగ్గురు మంత్రుల పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తితో వున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఏడాది పాలన నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సర్వే చేయించినట్లు సమాచారం.ఈ మేరకు శాఖపై పట్టు సాధించాలని మంత్రులకు సూచించినట్లు తెలుస్తుంది. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మరో మంత్రి సీతక్క శాఖపై పట్టును సాధించడమే కాకుండా నియోజకవర్గంలోనూ అధిక సమయం వుంటూ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ తరహా పనితీరు మంత్రి సురేఖలో కరువవడంతో పార్టీలో వ్యతిరేకత పెరుగుతుంది. మంత్రివర్గ విస్తరణ జరిగితే ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులను తొలగించే అవకాశమున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఇందులో మంత్రి కొండా సురేఖ పేరున్నట్లు తెలుస్తుంది. ఇటీవల ఈ విషయమై మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి మందలించినట్లు తెలిసింది. శాఖపై పట్టుసాధించి పనితీరును మార్చుకుంటే మంత్రివర్గంలో కొనసాగించే అవకాశముందన్న ప్రచారం సైతం సాగుతుంది. 'కొండా' బిసి సామాజిక వర్గ నేత కావడం, అందులో మహిళ కావడం ఆమెకు అనుకూలాంశంగా వుంది. తరుచూ వివాదాలకు కేంద్రం కావడం, నియోజకవర్గంలో అందుబాటులో వుండకపోవడం, పార్టీ నేతలతో, ఎమ్మెల్యేలతో సమన్వయం లేకపోవడం ప్రతికూలంగా మారింది. ఈ అంశాలను మంత్రి మార్చుకుంటే పరిస్థితి మారొచ్చన్న వాదనలు వినిపిస్తున్నాయి.

వివాదాల నడుమ 'కొండా'

వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి కొండా సురేఖ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుండకపోవడం, పలు వివాదాలకు మంత్రి కేంద్రంగా మారడం పార్టీలోనే కాకుండా ప్రజల్లోనూ వ్యతిరేకత వ్యక్తమవుతుంది.ఈ క్రమంలో నియోజకవర్గంలోనూ మంత్రిని కలవాలంటే పార్టీ నేతలకు సైతం ఇబ్బందికరంగానే మారింది. నవీన్‌రాజ్ ఆశీస్సులుంటేనే నేరుగా మంత్రిని కలిసే అవకాశముండడం వివాదాస్పదంగా మారింది. దీంతో అటు ప్రజల్లో, ఇటు పార్టీలోనూ 'కొండా' వైఖరిపై వ్యతిరేకత వ్యక్తమవుతుంది.



ఎమ్మెల్యేలతో దూరం.. దూరం..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలల్లోనూ 'కొండా' పట్ల వ్యతిరేకత వుండడం గమనార్హం. గతంలో పలువురు ఎమ్మెల్యేలు మంత్రి కొండా సురేఖ వైఖరిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తరుచూ ఎమ్మెల్యేలపై మంత్రి సురేఖ ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యేలతో సఖ్యత చెడింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎమ్మెల్యేలతో సమన్వయం లేకపోవడం కూడా మంత్రి సురేఖకు ఇబ్బందికరంగా మారింది. పరకాల ఎమ్మెల్యే సీనియర్ నేత రేవూరి ప్రకాశ్‌రెడ్డితో విభేధాలు బహిర్గతం కావడం కూడా మంత్రికి ఇబ్బందికరంగానే మారింది. గీసుగొండ పోలీసు స్టేషన్‌కు నేరుగా వెళ్లి మంత్రి హల్చల్ చేయడం ప్రతికూలంగా మారిందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ అంశాలన్నీ ఒకటైతే తాను నిర్వహిస్తున్న శాఖపై పట్టు సాధించకపోవడం కూడా మంత్రికి మైనస్‌గా మారింది.

పార్టీ బలోపేతంపై దృష్టిసారించని వైనం..

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై మంత్రి దృష్టి సారించకపోవడం పార్టీ శ్రేణులకు అందుబాటులో వుండకపోవడం కూడా నియోజకవర్గంలో వ్యతిరేకత పెరగడానికి కారణమైంది. ఎన్నికల్లో 'కొండా' విజయానికి సహకరించిన పలువురు కీలక నేతలు ప్రస్తుతం ఆమెతో దూరంగా వుంటున్నారు. కేవలం నవీన్‌రాజ్ మినహా మిగతా సీనియర్ నేతలు ఎవరూ మంత్రి వద్దకు రాకపోవడం గమనార్హం. నవీన్‌రాజ్ వ్యవహారశైలిపై కాంగ్రెస్ పార్టీలో, నియోజకవర్గంలో భిన్నాభిప్రాయాలున్నాయి. 'కొండా' దంపతులు ఏది చేసినా నవీన్‌రాజ్‌ను ముందు పెట్టుకొని చేస్తుండడం కూడా పార్టీలోని సీనియర్లకు నచ్చడం లేదు. పార్టీ బలోపేతానికి ఎంతో కష్టపడి 'కొండా' గెలుపుకు సహకరిస్తే ఇప్పుడు మమ్మల్నే పక్కనపెట్టడం ఏమిటీ ? ఏ విషయం చెప్పినా నవీన్‌ను కలవండంటూ చెప్పడంతో నేతలంతా మల్లగుల్లాలు పడుతున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని సైతం పెద్దగా వినియోగించుకోవడం లేదు. మంత్రి భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు సైతం ప్రజలను కలవడం లేదన్న విమర్శలున్నాయి. దీంతో ప్రజల్లో అసహనం పెరుగుతుంది. ఇటు పార్టీ శ్రేణులు, ఇటు నియోజకవర్గ ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుండడంతో సీనియర్ కాంగ్రెస్ నేతలు ఈ విషయాలను పార్టీ అధిష్టానానికి సమాచారం ఇస్తున్నారు.

సంక్రాంతి ఎఫెక్ట్.. ఆర్టీసి బస్సుల్లో కిక్కిరిసిన జనం

ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీల వసూలు

డౌన్‌లో రూ.100కు

రూ.150 అదనపు ఛార్జీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లా కేంద్రం నుండి హైద్రాబాద్‌కు సంక్రాంతి పండుగ సందర్భంగా 660ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినా బస్టాండ్ కిక్కిరిసి పోయింది. శనివారం హన్మకొండ బస్టాండ్‌లో ఎటూ చూసినా ప్రయాణీకులతో కిక్కిరిసిపోయింది. రెండ్రోజుల క్రితమే వరంగల్ రీజియన్‌లో 9డిపోల నుండి సంక్రాంతి పండుగ స్పెషల్ బస్సులను తిప్పనున్నట్లు ఆర్టీసి అధికారులు ప్రకటించారు. శనివారం నుండి సెలవులు కావడంతో ఉదయం నుండే పెద్ద ఎత్తున ప్రయాణీకులతో హన్మకొండ



బస్టాండ్ పోటెత్తింది. ఎక్కడ చూసినా ప్రయాణీకులే, ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినా ప్రయాణీకులు గంటల తరబడి వేచిచూడాల్సి వచ్చింది.

660 ప్రత్యేక బస్సులు

వరంగల్ ఆర్టీసి రీజియన్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా 660 ఆర్టీసి బస్సులను నడుపనున్నట్లు ఆర్టీసి రీజియన్ మేనేజర్ డి. విజయభాను తెలిపారు. ఇందులో హన్మకొండ నుండి 90, జనగామ నుండి 90, వరంగల్ 1 డిపో నుండి 92, వరంగల్ 2డిపో నుండి 92, మహబూబాబాద్ నుండి 56, నర్సంపేట నుండి 56, పరకాల నుండి 56, తొర్రూరు నుండి 74, భూపాలపల్లి నుండి 54 బస్సులను నడుపుతున్నారు.

స్పెషల్ బస్సుల్లో రూ.100కు రూ.150 అదనపు ఛార్జీలు వసూలు

హన్మకొండ నుండి హైద్రాబాద్‌కు వెళ్లే అప్ జర్నీలో కాకుండా, హైద్రాబాద్ నుండి హన్మకొండకు వచ్చే డౌన్ జర్నీపై అదనంగా రూ.100కు రూ. 150లను అదనంగా ఛార్జీలను వసూలు చేస్తున్నారు. దీనిపై ప్రయాణీకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నా, పండుగ ప్రయాణంతో భరించక తప్పని పరిస్థితి కావడంతో ప్రయాణీకులు భరించక తప్పడం లేదు.

ఎమ్మెల్సీ కవితకు సావిత్రిబాయి బుక్ బహుకరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితకు కేయు జేఏసీ చైర్మన్, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు కత్తెరపల్లి దామోదర్ సావిత్రిబాయి పూలే పుస్తకాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా దామోదర్ మాటాడుతూ అగ్రకులాలను ఎదిరించి దేశంలో మొట్టమొదటిసారిగా 52 పాఠశాలలను స్థాపించి బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా హైదరాబాదులో ఎమ్మెల్సీ కవితక్కను కలిసి పుస్తకాన్ని బహుకరించినట్లు తెలిపారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీల పక్షాన పోరాడుతున్న కవితక్కకు తామంతా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ టిఆర్ఎస్వి ఇంచార్జ్ జెట్టి రాజేందర్ నాయకులు పిన్నింటి విజయ్ కుమార్, రోహిత్, ప్రణయ్, క్రాంతి పాల్గొన్నారు.



అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన పెండ్లి ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ సమావేశం శనివారం హైదరాబాద్ అమీంపేటలో నిర్వహించారు. సమావేశంలో అసోసియేషన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, నేత్ర శరీర అవయవ దానాలపై యువత, ప్రజలలో అవగాహన కల్పించటం, తదితర అంశాలను చర్చించారు. అనంతరం రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా పెండ్లి ఉపేందర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శిగా గొంగల్లా అశోక్, కార్యనిర్వహక అధ్యక్షునిగా కోన్‌రెడ్డి మల్లారెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడిగా గంజి ఈశ్వర లింగం, గౌరవ అధ్యక్షునిగా డాక్టర్ దాసరి ప్రసాద్‌రావు అసోసియేట్ అధ్యక్షులుగా డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ పరికిపండ్ల అశోక్, చల్లా రామ్‌చరణ్, కోశాధికారిగా లింగాల విజేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిలుగా నరసింహారావు, ప్రేమ్‌లాల్, వెంకటరమణ, జనార్దన్‌రెడ్డి, లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, సుజాత, పద్మ, నాగేశ్వర్‌రావు, ఖుర్షిద్‌పాషా, శంకర్‌రావు, రవీందర్ ప్రచార కార్యదర్శులుగా కామిడి సతీష్‌రెడ్డి, వారణాసి మోహన్, నరేందర్, ఆడెపు రాజేంద్రప్రసాద్, గౌరవ సలహాదారుగా రాధాకృష్ణలను ఎన్నుకున్నారు.



పథకాల జాబితా తయారీ పకడ్బందీగా చేయాలి

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిర మ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన



రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల కేటాయించే ప్రక్రియను కూడా వేగ వంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఆర్థిక సహాయం అందించేందుకు లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలన్నారు.ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుండి 18వతేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీ వరకు సమర్పించాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి, తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలా నియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌తో డేటాను సక్రమంగా పరిశీలించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయా లని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డీఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డీఎస్‌ఓ కిష్టయ్య పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పర్వతగిరి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల/కళాశాల (జామాల్‌పురం)లో శనివారం గురుకుల ప్రవేశ పరీక్ష (టిజి సెట్ 2025) పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపల్ శైలజ రాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజారాణి మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరానికి గాను 5తరగతిలో ప్రవేశాల కోసం 6నుండి 9వ తరగతుల్లో మిగిలిన ఖాళీ సీట్ల (బ్యాక్‌లాగ్ సీట్లు) కొరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చని తెలిపారు. అప్లై చేసుకునేందుకు చివరి తేదీ 01-02-2025 అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థినిల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



వంద పడకల ఆసుపత్రి కల నెరవేరేనా..!

యాభై పడకలకు పరిమితమైన ఆసుపత్రి

వైద్యోపకరణాలు ఉన్న సిబ్బంది కరువు

మెరుగైన వైద్యం అందించాలంటున్న కార్మికులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని ఈఎస్ఐ హాస్పిటల్ అజామ్‌జాయి మిల్లులో పని చేస్తున్న కార్మికుల కోసం చాలా ఏళ్ల క్రితం ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉమ్మడి ఆరు జిల్లాలైన అదిలాబాద్, కరీంనగర్ వరంగల్ నిజాంబాద్, ఖమ్మం జిల్లాల కార్మికులకు వైద్యాన్ని అందించేందుకు పెద్ద దిక్కుగా ఉంది. అన్ని రకాల వసతులు ఉన్నప్పటికీ ఈఎస్ఐ హాస్పిటల్‌ను వంద పడకల ఆసుపత్రిగా ఎప్పుడు ఉన్నతీకరిస్తారో అని కార్మికులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం 25వేల ఐపీలు కలిగిన ఆసుపత్రికి 50పడకలను కేటాయించాలని నిబంధనలు ఉన్నాయి. కానీ వరంగల్ జిల్లాలోని ఈఎస్ఐ హాస్పిటల్ కు 1.50 లక్షల ఐపీలు ఉన్నారు. అందువల్ల ఈఎస్ఐ హాస్పిటల్‌ను 100పడకల ఆసుపత్రి ఉన్నతీకరించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికీ ఈఎస్ఐ హాస్పిటల్ అధీనంలో 14డిస్పెన్సల్, కాగజ్‌నగర్‌లో ఒక హాస్పిటల్, నిజామాబాద్‌లో ఒక జిల్లా సెంటర్‌తో కలిపి మొత్తం 17యూనిట్లలో వైద్య సేవలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఔట్ పేషెంట్స్ సుమారుగా 90నుండి 100వరకు



వస్తున్నారు. 60నుండి 80వరకు ఇన్ పేషంట్స్ ఉంటున్నారు. రోజుకు సుమారుగా ఏడు నుండి 10ఆపరేషన్లు అవుతున్నాయి. పడకలు అందరికీ అందుబాటులో లేకపోయేసరికి ఇన్ పేషెంట్‌గా ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ మందులు తీసుకుని వెళ్తున్న పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇది ఇలా ఉంటే ఈఎస్ఐ హాస్పిటల్‌కు పీడియాట్రిక్, ఆప్తమాలజిస్ట్ డాక్టర్లు,ముగ్గురు ఎంబీబీఎస్ వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్యాపకరణాలు ఉన్నప్పటికీ శాశ్వత పద్ధతిన సిబ్బంది కరువయ్యారు.

వంద పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలి

ఈఎస్ఈ ఆసుపత్రి ప్రస్తుతం యాభై పడకల ఆసుపత్రిగా కొనసాగుతున్నది. దానిని వంద పడకల ఆసుపత్రి ఉన్నతీకరించాలి. చిన్న పిల్లల వైద్యులు, అప్తమలజిస్ట్ వైద్యులను ఏర్పాటు చేయాలి. శాశ్వత పద్ధతిన ల్యాబ్ అసిస్టెంట్‌లను నియమించాలి. అన్ని రకాల శస్త్ర చికిత్సలు చేయాలి. ప్రభుత్వం వెంటనే వంద పడకల ఆసుపత్రిగా ఉన్న తీకరించాలి. కార్మికులందరికీ మరింత మెరుగైన వైద్యం అందించాలి.

సింగరాపుబాబు (సీఐటీయూ కోశాధికారి)

ఆయా పోస్టులను భర్తీ చేయడంతో పాటు ఈఎస్ఐ హాస్పిటల్ 100పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించి మరింత మెరుగైన వైద్యం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉన్నతీకరణ కోసం ప్రతిపాదనలు పంపించాం

వంద పడకల ఆసుపత్రిగా అమలు చేయాలని ప్రతిపాదనలు చేసి పంపాము. ప్రస్తుతం ఈ హాస్పటల్‌లో ఏడుగురు ఎంబీబీఎస్ డాక్టర్లు, నలుగురు సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మూడు నెలలకు సరిపడా మందులు ఇస్తున్నాం. హాస్పటల్‌కు 11ఎకరాల స్థలం ఉంది. పచ్చదనాన్ని అభివద్ధి చేశాం, ఆసుపత్రిని సుందరీకరించాము. ఇంకా ఇద్దరు ప్రత్యేక వైదులు,ముగ్గురు ఎంబీబీఎస్ డాక్టర్లు అవసరం ఉన్న విషయం వాస్తవమే. మరింత మెరుగైన వైద్యం అందించేందుకు ప్రయత్నం చేస్తాం.

సాగర్ (ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెంట్)

హోరాహోరీగా కొనసాగుతున్న కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలు శనివారం నాటికి హెూరాహెూరీగా కొనసాగుతున్నాయి. వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన కబడ్డీ క్రీడాకారులు స్నేహపూరిత వాతా వరణంలో ఆట ఆడుతూ క్రీడా స్ఫూర్తిని చూపెడుతున్నారు. కబడ్డీ కోర్టులో క్రీడాకారులు రసవత్తరంగా తలబడుతూ దుమ్ము లేపుతున్నారు. కబడ్డీ పోటీలను చూడడానికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. క్రీడాకారులకు టోర్నమెంటు నిర్వాహకులు అత్యవసర చికిత్స, త్రాగునీరు ఇలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. కబడ్డీ టోర్నమెంటుతో మండల కేంద్రంలో పండగ వాతావరణం కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. ఈ టోర్నమెంట్‌లో నిర్వాహకులు బొమ్మెర కళ్యాణ్‌గౌడ్, బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఎనగందుల సంతోష్, శివరాజు, రాజశేఖర్, ఉమేష్, నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ బిల్లులు, డీఏలు వెంటనే విడుదల చేయాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్



నవతెలంగాణ-సుబేదారి

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులు, ఐదు విడతల కరువు భత్యాలు వెంటనే విడుదల చేయాలని నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ అధ్యక్షతన టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన వరంగల్ ఉమ్మడి జిల్లా బాధ్యుల, ముఖ్య కార్యకర్తల సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడుతూ చాలాకాలంగా రిటైర్ అయిన ఉపాధ్యాయుల బిల్లులు, ఉపాధ్యాయుల ముఖ్యమైన బిల్లులు ఈ-కుబేర్‌లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని బిల్లులు రాక చాలామంది ఉపాధ్యాయులు మానసిక వేదన అనుభవిస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బిల్లులు ఉపాధ్యాయుల ఖాతాల్లో జమచేయాలని, అలాగే ఉపాధ్యాయులు చాలా కాలంగా కోరుతున్న పెండింగ్ డీఏలను విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతంకోసం, ఉపాధ్యాయ హక్కుల కోసం ఉపాధ్యాయులు అనేక సమస్యల కోసం గత ఆరేళ్లలో తాను పోరాటం చేస్తున్నానని, మండలి వేదికగా అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొన్ని సమస్యలు పరిష్కరించామని, అలాగే పెండింగ్ లో ఉన్న మరికొన్ని సమస్యల పరిష్కారం కోసం తనను మరోసారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న హెచ్‌ఎం పదోన్నతులు ఇవ్వాలని ,అలాగే ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ రూపొందించాలని, ఖాళీగా ఉన్న డీఈవో పోస్టులు భర్తీ చేయాలని, డిప్యూటీ డీఈవోలు, డైట్‌లెక్చరర్లు మొదలైన వాటిని పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు.

టీఎస్‌యూటీఎఫ్‌రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎ.వెంకట్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకగా గత ఆరేళ్లుగా శాసనమండలిలో ఉపాధ్యాయుల పక్షాన ఉంటూ నీతిగా, నిజాయితీగా పోరాటం చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించి శాసన మండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రంజిత్‌కుమార్, సమ్మారావులు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి.కిరణ్‌కుమార్, వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీఅధ్యక్షులు ఎస్.సదానంద్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు విద్యాదేవి, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తూర్పాని సీతారాం, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు, తాటికాయలకుమార్, సి.సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు ఏ రాజారాం, మేకిరి దామోదర్, అన్నాదేవి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.లింగారావు, పి చంద్రయ్య, మోజెస్, రవీందర్ పాక శ్రీనివాస్ ,గుండు కరుణాకర్ రమేష్ ,కే సదానందం, సిఎస్ఆర్ మల్లిక్, బి.వెంకటేశ్వరరావు, నామోజు శ్రీనివాస్, తాబేటి కుమారస్వామి ,లింగమూర్తి, గిరిధరాచార్యులు, డి సమ్మక్క రేణుక, సుమలత, జి భాస్కరరావు, యూనివర్సిటీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీధర్‌కుమార్ లోడి, జూనియర్ కాలేజ్ లెక్చరర్ల సంఘం నాయకులు ఆసనాల శ్రీనివాస్, మల్లారెడ్డి,విజయ్ మోహన్ ,గురుకుల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రెండు జిల్లాలు 27 మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

జాతరలో ఇబ్బందులు రాకుండా చూడాలి

- వరంగల్ డీసీపీ షేక్ సలీమా

నవతెలంగాణ-భీమదేవరపల్లి

కొత్తకొండ జాతరలో సందర్శకులకు ఇబ్బందులు రాకుండా చూడాలని వరంగల్ డీసీపీ షేక్ సలీమా అన్నారు. మండలంలోని కొత్త కొండ వీరభద్ర స్వామి జాతర ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. జాతరకు వచ్చే సందర్శకులకు ట్రాఫిక్ సమస్యరాకుండా చూడాలన్నారు.పోలీస్‌సిబ్బంది అన్నిశాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఏర్పాట్లవివరాలను ఈవో కిషన్‌రావు, దేవస్థాన చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తలనుఅడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాజీపే ట ఏసీపీ తిరుమల్, సీఐ రమేష్, ఎస్ఐ సాయిబాబు పాల్గొన్నారు.

బడిబయట పిల్లల సర్వే

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రాష్ట్ర సమగ్ర శిక్ష పథ సంచాలకుల ఆదేశాలమేరకు బడిబయట ఉన్న పిల్లల సర్వే ఈనెల 10 నుండి 25 వరకు కొనసాగుతుంది. బావుపేట కాంప్లెక్స్ పరిధిలోని చింతలపల్లిలో సీఆర్‌పీ రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా తిరిగి 6 నుండి19 ఏళ్ల వయసు గల విద్యార్థుల వివరాలు సేకరించటం జరిగింది. బడిబయట పిల్లలను గుర్తించి విద్యార్థుల వివరాలు ప్రబంధన్ పోర్టల్‌లో నమోదు చేస్తామని వివరించారు. బడి బయట ఉన్నపిల్లల సర్వేను సీఆర్పీలు చేయగా కాంప్లెక్స్ పరిధిలో హెచ్‌ఎంలు, మండల విద్యాధికారి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ఆరెకుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నడికూడ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరెకులస్తుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీచైర్మన్, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు కోరారు. ఆరెకుల విద్యావంతుల వేదిక క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్రఅధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహాజరై మాట్లాడుతూ ఆరె కులస్తులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగెరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలె కృష్ణ, లడే శివ, నాగరాజు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి జాతర ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-ఐనవోలు



శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం జాతర ఏర్పాట్లను దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు, స్పెషల్ ఆఫీ సర్ గౌరీ శంకర్, సిబ్బంది అద్దంకిరణ్ కుమార్, శ్రీకాంత్‌లు పరిశీలించారు.

షోటోఖాన్ కరాటే రాష్ట్ర అధ్యక్షులుగా బైరి లింగమూర్తి


నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ



షోటోకాన్‌కరాటే రాష్ట్ర అధ్య క్షునిగా బైరిలింగమూర్తి నియామి తులయ్యారు. వరంగల్‌జిల్లా మడి కొండకు చెందిన బైరి లింగమూర్తిని షో టోఖాన్ జపాన్ కరాటే, డుఇండియా సంస్థ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎగ్జామినర్ ఇండియా చీఫ్ క్యూసి రచ్చ శీను బాబు తన సంస్థకు రాష్ట్ర అధ్యక్షునిగా బైరి లింగమూర్తిని టిఎస్ కేడిఎ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ద్వారా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లుగా శనివారం తెలిపారు. లింగమూర్తి నియామకం పట్ల జిల్లా స్పోర్ట్స్ కరాటేడు అసోసియేషన్ అధ్యక్షులు బండి ప్రవీణ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా సన్నాహక ప్రదర్శన విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కమలాపూర్



ఈనెల 19న వెయ్యి గొంతులు లక్షడప్పుల జిల్లా సన్నాహ ప్రదర్శనను విజయవంతం చేద్దామని ఎమ్మెస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణం లో మండల అధ్యక్షులు ముత్యాల రమేష్‌మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ, శేనిగరపు రవేందర్, నంద్దునూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లోకి అవకాశం కల్పించండి : సుందర్‌రాజ్‌యాదవ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే టీచర్ల సమస్యలపై గళ మెత్తుతానని కూడా మాజీ చైర్మన్, నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా హనుమకొండలోని అశోక కన్వెన్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రతినిధిగా, ఉద్యమకారుడిగా, అధ్యాపకుడిగా పని చేస్తున్నటువంటితనకు ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన ఉందన్నారు. ఆ సమస్యలను పరిష్కరించడానికి వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్ల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. ఏ పార్టీలతో సంబంధం లేకుండా ఇండిపెండెంట్‌గా బరిలో నిలుస్తానని, ప్రభుత్వ ప్రైవేటుఅధ్యాపకులు, ఉపాధ్యాయులు భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,అధ్యాపకులు, వివిధ బి సి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో అన్నిరంగాల అభివృద్ధికి తోడ్పాటు

- క్రెడాయి ప్రాపర్టీషో ప్రారంభించిన మంత్రి పొన్నం , ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రజా ప్రభుత్వంలో అన్ని రంగాల అభివృద్ధికి సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని రాష్ట్ర రోడ్లు, రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. హనుమకొండ వడ్డేపల్లి పీజీఆర్ గార్డెన్స్‌లో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న క్రెడాయ్ ప్రాపర్టీషో థర్డ్ ఎడిషన్‌ని శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి , రెడ్‌క్రాస్ ఈసీమెంబర్ ఈవీ.శ్రీనివాస్, జెడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ తరువాత అతిపెద్ద రెండో నగరం వరంగల్, హనుమకొండ, కాజీపేట త్రినగరం అన్నారు. ఇటీవలే ప్రజా ప్రభుత్వ నాయకత్వంలో రూ.6వేలకోట్లతో అభివృద్ధి కార్యకమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు . రైలుమార్గం, ప్రధాన జాతీయరహదారులు, విద్య వైద్యరంగాల్లో కాకతీయ యూనివర్సిటీ, కిట్స్, ఎన్ఐటీ,ఎంజీఎం,కాకతీయ మెడికల్ కాలేజ్ ఉన్నాయన్నారు. అన్నివిధాలుగా అభివృద్ధికి యోగ్యమైన ప్రాంతంగా హనుమకొండ నగరం ఉందని, ఇలాంటి ప్రాపర్టీషోలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో రియల్టర్, కన్‌స్ట్రక్షన్‌లకు పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొంత మేర రియల్‌ఎస్టేట్ రంగం వెనక్కి తగ్గిందని రానున్నరోజుల్లో డబుల్‌స్పీడ్‌లో పెరుగుతుందన్నారు. 1999 ఢిల్లీలో ప్రారంభమైన క్రెడాయి సంస్థ అంచెలంచెలుగా దేశవ్యాప్తంగాఎదుగుతూ రావడం గొప్ప పరిణామం అన్నారు. ఈ సంస్థ అభివద్ధి పరమైన కార్యక్రమాలతో పాటుగా సామజిక సేవ కార్యక్రమాలు చేయడం పట్ల మంత్రి అభినందించారు. సగటు మధ్యతరగతి కుటుంబానికి అనుగుణమైన కలల సౌధానికి క్రెడాయి సంస్థ ఒక అద్భుత వేదిక అని అన్నారు. ఈ సంస్థ లో గృహ నిర్మాణంతో పాటు గృహోపకారణాలు కూడా అందుబాటులో ఉండటం చాలా గొప్ప విశేషమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు వారికి అనుగుణమైన అవకాశాలు కలుగుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో క్రెడాయి సంస్థ వరంగల్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ సాగర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మురళీకృష్ణరెడ్డి, నేషనల్ ఈసిమెంబర్ రామచంద్రారెడ్డి, క్రెడాయి వరంగల్ సంస్థ ఉపాధ్యక్షులు ఎస్.అమరేందర్‌రెడ్డి, ఎస్.అమర్లింగేశ్వర్ రావు, ఎం.రవీందర్ రెడ్డి, జె.మనోహర్,రజినీకాంత్‌రెడ్డి, ఎం.రాజ్ కుమార్, జి.రాజేందర్ రెడ్డి, కోశాధికారి ఎ.వెంకటమల్లారెడ్డి, ఆర్గనైజేషన్‌సెక్రటరీ వరుణ్‌కుమార్ అగర్వాల్, యూత్‌వింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జూపార్క్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి







- మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్
- ప్రజల సందర్శనార్థం జూలో పులులు, దున్నలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎంతో చరిత్ర కలిగిన వరంగల్ జూపార్క్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రోడ్డు రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లు అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హంటర్‌రోడ్డు కాకతీయ జంతు సంరక్షణ శాల (జూపార్క్)లో ప్రజా సందర్శనార్థం రెండు పులులను, అడవి దున్నలను శనివారం మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సందర్శనార్థం పార్క్ ఆవరణ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని,ప్రజల ఆహ్లాదం వినోదం కోసం తాము పార్కు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలిపారు.

కాకతీయ జంతు ప్రదర్శనశాల సంరక్షణలో మంత్రులు, ఎమ్మెల్యే, చైర్మన్, మేయర్‌ల ఆర్థికపరమైన సహకారాలు ఉంటాయని అన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, మేయర్ గుండు సుధారాణి, పీసీసీఎఫ్ వైల్డ్‌లైఫ్ తెలంగాణ అధికారి యెలుసింగ్ మేరు అందరూ జూ మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు పులులకు కరీనా, శంకర్‌గా నామకరణం చేశారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసి మెంబర్ ఇ.వి శ్రీనివాస్, డీఎఫ్ఓ లావణ్య, సీసీఎఫ్ భద్రాద్రి సర్కిల్ అధికారి భీమానాయక్, నెహ్రూ జూలాజికల్ పార్క్ డైరెక్టర్ సునీల్, వరంగల్ డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, విజిలెన్స్ డీఎఫ్ఓ ముకుంద్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం : ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ-కమలాపూర్



కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు.శనివారం మండల కేంద్రం రైతువేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా 71మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో కల్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలలో ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఆసరాపెన్షన్లు రూ.4వేలు ఇస్తామని రైతుబంధు రూ.15 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలోతొక్కిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిలదీస్తే అక్రమంగా తనపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎన్ని కేసులు పెట్టిన ఎన్ని అడ్డంకులు సష్టించిన నేను ఎవరికి భయపడనని నిత్యం ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.మా ఆడపడుచులకు మహాలక్ష్మి పథకం కింద 2500 ఇవ్వాలని ఆసరా పెన్షన్లు 4000 నుండి 6000 కు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతులకు రూ.2లక్షలలోపు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు నియోజకవర్గంలో 50శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని పూర్తి శాతం రుణమాఫీ జరగలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ రైతుకు రూ.2లక్షల లోపు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కెసిఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం, గర్భవతులకు న్యూట్రిషన్ ఫుడ్ వంటి పథకాలను యధావిధిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి , వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, కోపరేటివ్ బ్యాంక్ జిల్లా డైరెక్టర్ కష్ణ ప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్‌శోభారాణి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసా రూ.15 వేలు అమలుచేయాల్సిందే



నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో, రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సర్కారు రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసాను తప్పనిసరిగా రూ. 15వేలు ఇవ్వాలన్నారు. తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కారు భరోసాలో కోతలు విధించడం సరికాదన్నారు. రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలని కోరారు. సన్నవడ్లకు ప్రభుత్వం చెల్లించే బోనస్ సైతం రైతులకు పూర్తిస్థాయిలో ఇప్పటివరకు అందడం లేదని, ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించాలని కోరారు. రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని భావించాలంటే తప్పనిసరిగా రైతుభరోసాను రూ.15 వేలు ఎకరానికి చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కరోనా కష్ట కాలంలో సైతం రైతుబంధును క్రమంతప్పకుండా రైతన్నకి అందజేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం అన్నదాతకు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు కొప్పు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కోదాటి రామారావు, కమలాపూర్ మండల అధ్యక్షుడు నూనె రమేష్, నాయకులు హింగె రవీందర్, స్వర్గం అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం

నవతెలంగాణ-భీమదేవరపల్లి



క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని రెడ్‌క్రాస్ సొసైటీ హనుమకొండ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కొత్తకొండ దేవస్థాన చైర్మన్ చంద్రశేఖర్ గుప్తాలు అన్నారు. మండలంలోని ముల్కనూర్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభించారు. క్రీడాకారులు గెలవడం ముఖ్యం కాకుండా క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. క్రీడాకారులకు నైపుణ్యం పెంపొందించుకోవడానికి తమ వంతు ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్‌యాదవ్, నాయకులు ఊసకోయిల ప్రకాష్, గజ్జల రమేష్, డబ్బా శంకర్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, చిట్టెంపల్లి ఐలయ్య,సుదర్శన్ రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడి మరిన్ని విజయాలు సాధించాలి

- యుఇఇయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.స్వామి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కార్మికులందరూ ఐక్యమై మరిన్ని విజయాలు సాధించాలని ఎన్పీడిసిఎల్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఇఇయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.స్వామి డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ రాంనగర్‌లోని సిఐటీయూ జిల్లా కార్యాలయంలో యుఇఇయు కంపెనీ అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్.స్వామి మాట్లాడుతూ ఎన్పీడిసిఎల్ కంపెనీలో గత పన్నెండేళ్లుగా 1,550 మంది అన్‌మెన్డ్ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. వీరందరికీ కనీస వేతనం నిర్ణయించలేదన్నారు. గత ఏడాది నుండి సిఐటియు ఆధ్వర్యంలో దశలవారీ పోరాటంచేయడంతో 8నెలల క్రితం రూ.8,300నుండి రూ.11,500 వేతనాలను పెంచుకోవడం జరిగిందన్నారు. ఇందుకుగాను గతంలో కంపెనీ ఆఫీసు ముందు ధర్నా, సెప్టెంబర్‌లో లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళన, స్కిల్డ్ వేతనం ఇవ్వాలని పోరాటం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ఆందోళనల నేపథ్యంలో కంపెనీ సిఎండి వరుణ్‌రెడ్డి కార్మికులందరికీ స్కిల్డ్ వేతనం ఇవ్వాలని నిర్ణయం తీసుకొని బ్యాంకుల ద్వారా వేతనాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా సిఎండి వరుణ్‌రెడ్డికి సమావేశం అభినందనలు తెలిపింది. ఈ 12 ఏళ్లలో ఏ యూనియన్ కూడా అన్‌మెన్ కార్మికుల సమస్యల సాధన కోసం ఆలోచించలేదని, కంపెనీ యాజమాన్యం దృష్టికి సైతం తీసుకురాలేదని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కంపెనీ గౌరవాధ్యక్షులు జి.ప్రభాకర్‌రెడ్డి, కంపెనీకార్యదర్శి వెంకట్‌రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ వరుణ్, కార్మికులు మాట్లాడారు.

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి తల్లిదండ్రుల కళలను నెరవేర్చాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. శనివారం హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ సమీపంలోని మాంటిస్సోరి ప్రైమ్‌స్కూల్ 3వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ .నాగరాజుకు తొలుత విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్ నడుమ పాఠశాలకు చేరుకున్న యాజమాన్యం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం స్కూల్ చైర్మన్ డైరెక్టర్లు నాగరాజుని శాలువాతో సత్కరించారు.అనంతరం వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానంద బోధనలను, సూక్తులను స్ఫూర్తితీసుకొని ముందుకు సాగాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఫీజులను చెల్లించి మాంటిస్సోరీ పాఠశాలకు పంపిస్తున్నారని, ఈమేరకు గుణాత్మక విద్యను అందిస్తున్న పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. విద్య,క్రీడలు, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రాదాన్యతనిస్తూ పనిచేస్తున్నానని పేర్కోన్నారు. ప్రతిప్రభుత్వ పాఠశాలలు,వసతి గహాలను తనిఖీ చేస్తూ బడుగు బలహీనవర్గాల పిల్లలకు అండగా ఉంటూ ప్రైవేట్ స్కూల్స్‌తో పోటీపడుతూ ప్రభుత్వపాఠశాలు పనిచేయడం సంతోషమన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జేమ్స్ నడుం తుడుం, దుముద్దన్, పాఠశాల చైర్మన్ గండ్ర సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ నూక శ్రీనివాస్, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, నాయకులు వీసం సురేందర్‌రెడ్డి, నేదునూరి సునీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో మంత్రి పొంగులేటి సమీక్ష

నవతెలంగాణ-సుబేదారి

నేడు ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మఇండ్లు, కలెక్టర్ల కార్యాచరణపై ఆదివారం సమీక్షా సమావేశం జరగనుంది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారు.

ఏకశిల పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలు





నవతెలంగాణ-దామెర

దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో సం క్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పతంగులు ఎగురవేస్తూ రకరకాల రంగవల్లులతో పాఠశాల ప్రాంగణంలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యా సంస్థల డైరెక్టర్ భేతి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులకు ముందస్తు సంక్రాంతి శుభా కాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమాలు నిర్వహించడం వలన మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరతరాలకు అందించడానికి వీలుంటుందని విద్యార్థిదశలో ఇలాంటివి చాలా అవసరమన్నారు. వివిధ వేషాధారణలతోవచ్చిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్‌ఇన్చార్జివిజయ్ కుమా ర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : హనుమకొండలో కే యూ క్రాస్‌రోడ్డులో ఏకశిలా హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు వారికి ప్రీతిపాత్రమైన పండగ అయిన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కేయూసీరోడ్డు, హన్మకొండలో గల ఏకశిలహైస్కూల్లో సంక్రాంతి వేడుకలను కన్నుల పండుగ గా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిలా విద్యా సంస్థల చైర్మన్ గౌరీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బేతిశైలజరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్వప్న, స్వాతి, కల్పన , సుమలత, మమత, వేణు,కర్ణాకర్ విద్యార్థిని విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ- ములుగు



ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలని ములుగు ఎస్ హెచ్ ఓ సిహెచ్ వెంకటేశ్వర రావు తెలిపారు.ములుగు డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం ములుగు ఎస్ హెచ్ఓసిహెచ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ లేని వాహన దారులతో హెల్మెట్ కొనిపించి పంపించారు. ములుగు ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను పాటించి, వాహన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో సహకరించాలని వానదారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు లక్ష్మారెడ్డి, రామకష్ణ, ప్రొఫెషనరీ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లాలోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బి నటరాజు, కోశాధికారి ఎస్ కిరణ్ కుమార్, కార్యదర్శి ఎన్ సునీత ఆధ్వర్యంలో శనివారం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా టీఎన్జీవో కోశాధికారి పి రాజేష్, ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి వి సురేష్‌కుమార్, వ్యవసాయ అధికారులు (టెక్నికల్), ములుగు, వెంకటాపూర్ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మినిస్టీరియల్ స్టాఫ్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



కెటిపిపిలో క్యాలెండర్ ఆవిష్కరించిన సీఈ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో శనివారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను కెటిపిపి చీఫ్ ఇంజనీర్. చిట్టాప్రగడ శ్రీ ప్రకాష్ ఆవిష్కరించారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలమానం 2025 ను రాష్ట్ర నాయకులు మోరె రవి కెటిపిపి రిజినల్ కోశాధికారి బొమ్మకంటి రాజేందర్‌ల ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కెటిపిపి రీజినల్ కమిటీ సభ్యులు మేకల రాజయ్య, అల్లూరి సంపత్, అజ్మీరా జయరాం, రాజేందర్, నర్సయ్య, కొమురయ్య, ఎల్లయ్య, భద్రయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్‌గా సుంకరి రామచంద్రయ్య

నియామక పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్‌గా భూపాలపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రాంచంద్రయ్యకు శనివారం నియామక ఉత్తర్వులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆర్టిఏ అధికారులతో కలిసి అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.



బిట్స్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాల లో శనివారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు, పిండివంటలు, రంగవల్లులు బొమ్మల కొలువు లాంటివి ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు సంక్రాంతి పండుగకు ఘన స్వాగతం పలికారు. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. స్థానిక ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ... ముందుగా విద్యార్థులు,గౌరవ తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ పండగ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని తెలియజేశారు. పండగ అంటేనే పిండి వంటలు, రంగురంగుల ముగ్గులు, గాలిపటాలు ఎగరవేయడం లాంటివి పండగ వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుతాయని తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో ఆ పండగ వాతావరణాన్ని పాఠశాలలో ఏర్పాటుచేసి ఘనంగా స్వాగతం పలికామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సన్‌వ్యాలీ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన తరుణంలో పుల్లూరి రామయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సన్ వ్యాలీ హైస్కూల్ లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులకు భోగి పళ్ళు పోసి రంగ వల్లులతో, హరిదాసులతో, భోగిమంటలతో, వివిధ రకాల నత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ వాతావరణం నెలకొల్పారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మైనాల సురేష్ మాట్లాడుతూ... తెలుగువారి ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అని, ప్రతి రైతు పంట చేతికొచ్చిన క్రమంలో ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండుగ అని తెలియజేశారు తదనంతరం బొమ్మలకొలువు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మీనం సతీష్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్న మెంట్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడాకారులకు బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ దుగ్యాల రామ్ చందర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు ఇరువురు కలిసి అంకుశ పురం జట్టుకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని ఎస్సై అశోక్ అన్నారు.శనివారం మండలకేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వ హించారు.రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్క రించుకుని వాహన దారులకు అవగాహన కల్పించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. వాహన దారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, ఫోర్ వీలర్స్ సీటు బెల్టు ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని,అతి వేగంగా వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఏఎంవి ఐ సుందర్ నాయక్, శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎఎస్సై రాజేశం కానిస్టేబుల్ కృష్ణ, సారంగపాణి పాల్గొన్నారు.

నాపాక ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం



ఆక్రమణకు గురైన భూమిని బయటికి తీస్తా..

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల

నాపాక దేవాలయాలని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ఆక్రమణకు గురైన దేవాలయ భూమిని బయటికి తీస్తానని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని నైన్పాక గ్రామంలో గల నాపాక దేవాలయాన్ని ముక్కోటి ఏకాదశి సందర్భంగా సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి పురాతనమైన నాపాక దేవాలయం మారుమూల ప్రాంతమైన ఈ దేవాలయం ప్రత్యేక చరిత్ర కలిగినదని అన్నారు ఎంతో ప్రాముఖ్యత గల శ్రీ నా పాక సర్వతో భద్ర దేవస్థానంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఓకే రాతిశిల పై నాలుగు దిక్కుల దేవత మూర్తులతో కొలువై నాలుగు ముఖద్వారాలు కలిగిన ఏకైక దేవాలయం ఎంతో ప్రాముఖ్యత గల దేవాలయం అని అన్నారు. దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివద్ధి పరుస్తానని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల సహకారంతో అన్ని విధాల అభివద్ధి పరిచి ఆక్రమణకులైన దేవాలయ భూములను తిరిగి దేవాలయానికి అప్పజెప్పే విధంగా కషిచేసి అన్ని విధాల అభివద్ధి పరుస్తానని అన్నారు. ఈ సందర్భంగా పూజారి ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు జరిపించి పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవదామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, నాపాక దేవాలయ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి నాయకులు మధు వంశీకష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-రేగొండ

రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రూ.5లక్షలతో నిర్మించనున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.23,02,668 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ. ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందా అనే సందేహం ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో అట్టి సందేహాన్ని నివతి చేసేందుకే ఈరోజు రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అవగాహన కల్పించనునట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఉగాది తర్వాత రేషన్ కార్డు కలిగిన లబ్దిదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల నాయకులు ఇప్పకాయల నరసయ్య, మాజీ జెడ్పిటిసి సాయిని విజయ, ఎస్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, సూరం వీరేందర్, నాయకులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన సంవత్సర కాలంలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరుగు తుందని, రైతులకు, రైతుబంధు ఇవ్వడం లేదు, రుణమాఫీ చేయక రైతులను నట్టేట ముంచా రన్నారు, అలాగే ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు, మహిళలకు ప్రతి నెల 2500. పింఛను 4000/- ఇస్తానని చెప్పి అందరినీ మోసం చేశారని, ప్రజలు ప్రభుత్వానికి బుద్ధిచెప్పే సమయం ఆసన్న



మైందని, అన్నారు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదని, ఏ ఎన్నికలు జరిగిన బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటా ...

ఎన్నికల తర్వాత గెలిచిన పార్టీకి ఒక సంవత్సరం సమయం ఇవ్వాలని ఇన్ని రోజులు ఓపికతో ఉన్నానని , ఇకపై నన్ను నమ్ముకున్న వాళ్లపై కేసులు పెడితే సహించేది లేదని, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నాయకులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో అంటూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్, మాజీ మర్కెట్ చైర్మన్ పొలుసాని లక్ష్మీ నరసింహా రావు, మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లూరి శ్రీనివాస్, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు మేకల రజిత, మాజీ ఉప సర్పంచ్ రజియా, నాయకులు దాసరి రవి, ఆరె సాంబరెడ్డి, రాందాస్ రాజు, హన్మంతరావు, చీటి శంకర్, పొన్నం రమేష్, విజయ, మోకిరాల తిరుపతి రావు, తోట శ్రీనివాస్, పిరాల దేవేందర్ రావు, రాజయ్య నవీన్ రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస రావు, ఆంజద్, దొగ్గేల సుధాకర్, యూత్ నాయకులు, చీటి కష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు నేత మచ్చ సోమయ్య లొంగుబాటు

పలు హింసాత్మక ఘటనల్లో నిందితుడు

సోమయ్య పై రూ. 8 లక్షల రివార్డు

లొంగిపోతే పునరావాసం కల్పిస్తాం

కాలం చెల్లిన మావోయిస్టు సిద్ధాంతాలను మానుకోవాలి.

జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గత 32 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అలియాస్ సురేందర్ అలియాస్ సతీష్, డి సి ఎస్ ఇంఛార్జి వ్యవసాయ విభాగం, సౌత్ బస్తర్ డి వి సి, డీకే ఎస్



జెడ్ సి ఆఫ్ సీపీఐ మావోయిస్టు నేత జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఎదుట ఎస్పీ కార్యాలయంలో లొంగి పోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే లొంగి పోయిన మావోయిస్టు సోమయ్య సంధించిన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాటా డుతూ.. మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అలియాస్ సురేందర్ అలియాస్ సతీష్ జయశంకర్ భూపాల పల్లి జిల్లా, భూపాలపల్లి మండలం, పంబాపూర్ గ్రామానికి చెందినవాడని, కాగా జిల్లా కమిటీ సెక్రటరీ ర్యాంక్ ఇంచార్జ్ ఆఫ్ అగ్రికల్చరల్ వింగ్, సౌత్ బస్తర్ మావోయిస్టు గా పని చేశారని తెలిపారు.ఇతనిపై ఎనిమిది లక్షల రూపాయల రివార్డ్ ఉండగా అది అతనికి బ్యాంక్ చెక్కు ద్వారా అందజేయడం జరిగిందని, సరెండర్ పాలసీ ప్రకారం అతనికి తెలంగాణ రాష్ట్రం పూర్తి పునరావాసం కల్పిస్తుందని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో భూపాల పల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, భూపాలపల్లి ఎస్సై సుధాకర్ దాసరి పాల్గొన్నారు.

పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వ హించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో



సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు.16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి,తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలా నియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదే శించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపిఓలు, ఈడిఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముక్తేశ్వర స్వామి దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలములోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం 2025 క్యాలెండర్ ను శనివారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఐ.టీ. శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ , కమీషనర్ శ్రీధర్ , ఆర్ జె సి రామకష్ణారావు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎండపల్లి మారుతి , సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఉప ప్రధానార్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ సత్తా చాటాలి

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామ గ్రామాలలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎంతో ఉత్సాహంగా పని చేయాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయ కుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమా వేశానికి



ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ నాయకులు ఎంతో కషి చేశారని,రాబోయే స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ నాయకులు సత్త చూపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన సంక్షేమ పథకాలు అందిస్తుంది వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి, మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు,రైతులకు 500రూపాయల బోనస్, ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్,నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు,నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ,ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండి ఉత్సాహంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈస్సార్ ఖాన్ , నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి , జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పెండెం శ్రీకాంత్, గొంది కిరణ్, చాపల కిషన్ రెడ్డి,మండల యూత్ ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు గుండె శరత్,మణి చంద్, జక్కి వికాస్, గుండె రమేష్, తదితర జిల్లా,మండల,గ్రామ స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేసంగి వరి పంట పొలాల పరిశీలన

నవతెలంగాణ-ములుగు

ములుగు మండల కేంద్రంలో సర్వాపురం గ్రామంలో రైతుల వేసంగి వరి పంట పొలాలను తెలంగాణ రైతు సంఘం నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్య దర్శి ఎండీ గఫూర్‌పాషా మాట్లాడుతూ రైతులు వేసంగి వరిసాగులో నిమ గ్నమై ఉన్నారని, కొందరు



రైతులు వెదజల్లే పద్ధతిలో, మరి కొంతమంది రైతులు నాటు వేసే పద్ధతిలో పంటలు సాగు చేస్తున్నారని, జనవరి నెల ప్రారంభం నుంచి చలి తీవ్రత బాగా పెరగడం వల్ల కొన్ని ప్రాంతాలలో నాటు వేసిన పొలాలో వేసిన నాటు చనిపోతుందని వెదజల్లిన రైతుల పొలాలలో చలితీవ్రతకు పంట పెరుగుదల ఆగిపోతుందని, దీనికి గల ప్రధాన సమస్య జింకు లోపం అనేది తీవ్రంగా కనపడుతుందన్నారు. పంట వేయడానికి ముందే దిక్కిలోనే జింకు వేసుకోవాలని అన్నారు.ఫర్టిలైజర్ షాపులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలాగా చొరవ తీసుకోవాలని నకిలీ ఎరువు పురుగు మందులను అమ్ముతున్న షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చినట్టుగా అన్ని రకాల ఎరువు పురుగుమందులను విత్తనాలను సబ్సిడీ ద్వారా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిక్కినేని కొండలరావు, దబకట్ల శోభన్, పిక్కినేని రామారావు, బిక్కినేని సుదర్శన్ రావు, సల్లూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు అండగా ఉండాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

నవతెలంగాణ-వాజేడు

మండలంలోని మండపాక వద్ద ప్రభుత్వ భూమిలో గోదావరి ముంపు ప్రాంత ప్రజల గుడిసెలను తెలంగాణా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సందర్శించింది.ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ మాట్లాడుతూ గోదావరి ముంపు ప్రాంత ప్రజలు గుడిసెలు వేసు కుని ఒకటిన్నర సంవత్సరం గడుస్తున్నా అక్కడి ప్రజల



కష్టానష్టాలను ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజాసంఘాలు పట్టించుకోకపోవడం హేయమైన భావన కలిగించిందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అయన అన్నారు. ఇకనైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి మానవతా దృక్పథంతో గుడిసెవాసులకు కరెంటు సౌకర్యం, నీటి వసతి కల్పించాలని అయన కోరారు. అపోహలకు తావులేకుండా స్థానిక ప్రజాసంఘాలు, నాయకులు ముంపు ప్రాంత ప్రజలకు అండగా నిలబడటం గర్వకారణంగా ఉంటుందని, లేనియెడల మానవ సంబంధాలు మానవత్వం ప్రశ్నర్ధకంగా మిగులుతాయని అన్నారు. తెలంగాణా ఆదివాసి గిరిజన సంఘం ముంపు బాధితులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగం అవుతూ వారి పోరాటం పక్కా ఇల్లు నిర్మించుకునే వరకు వారితో అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్, జిల్లా నాయకులు కోటేమ్ క్రిష్ణారావు, పూనెం నగేష్, అల్లెం అశోక్, ఇర్ప శ్రీను, ముత్తయ్య పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నమన్వయంతో పని చేయాలి

యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఇస్సార్ ఖాన్

నవతెలంగాణ-ములుగు

యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పని చేయాలనీ యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఇస్సార్ ఖాన్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డిలు అన్నారు. ములుగు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు ఆద్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన



మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ములుగు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసి కట్టుగా పని చేయాలనీ, మన ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి జనాల్లో అవగాహన కల్పించి రాబోయే రోజుల్లో ఎలాంటి ఎన్నికలు జరిగిన సమావేశం జరిగిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుండి జిల్లా కాంగ్రెస్ పార్టీకి మంచి విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నేపాల్ రావు,యూత్ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి ఆకుతోట అన్వేష్ ,యూత్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వంశి క్రిష్ణ,యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శ్రావణ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తితో జీవితం సుస్థిరత : ఏసీపీ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

యువతదశలో క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగితే జీవితంలో సుస్థిర స్థానాన్ని అధిరోహించగలరని స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ భీమాశర్మ అన్నారు. స్వాగత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చాగల్లులో ఆదివారం రాష్ట్రస్థాయి కబడ్డీక్రీడోత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం యూత్ అధ్యక్షులు కూన రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలలో కబడ్డీ అత్యంత ప్రాధాన్యత కూడిన ఆటగా వివరించారు. యువతదశ నుండే మంచి గుణాలు అలవర్చుకొని తల్లిదండ్రులకు విధేయులుగా ఉండాలని సూచించారు. ఆటలు ఆడేటప్పుడు ఏకాగ్రత, నైపుణ్యత అవసరమన్నారు. క్రీడల్లో ఉత్తమప్రతిభ ఉంటే, తక్కువకాలంలో ఉద్యోగం సంపాదించవచ్చన్నారు. యువకులు చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. క్రీడలలో రాణించాలంటే శారీరక ఆరోగ్యంతో అవసరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐ జి.వేణు, జిల్లాకబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి, ఏఎంసీ డైరెక్టర్ మారపాక వసంత్, మంద రమేష్, మంద రమేష్, ఇనుగాల నర్సింహరెడ్డి, సానాదియాదగిరి, అంబటి కిషన్‌రాజు, తోటకూరి వెంకటేశ్వర్లు, చేపూరి ప్రభాకర్, ఐలపాక శ్రీనివాస్, పొన్న రాజేష్, అన్నెపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-తరిగొప్పుల

పద్మశాలీలకు పద్మశాలి చేనేత అభయహస్తం పథకాన్ని తీసుకువచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మండల కేంద్రానికి చెందిన పద్మశాలీల సంఘం మండలాధ్యక్షుడు మచ్చ నిత్యానందం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ యాదయ్య, గోరంతల వీరన్న, మామిడాల రాజు, గాజుల యాదగిరి, పాము సత్తయ్య, అంకం ఆనందం, సత్తయ్య, రవి పాల్గొన్నారు.



బచ్చన్నపేట : చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అభయస్తం పథకాన్ని ప్రకటించడంతో శనివారం మండల కేంద్రంలో ముందుగా ర్యాలీ నిర్వహించి చేనేత కార్మికులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి, అలాగే భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మార్కండేయ చేనేత సహకార సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు మాట్లాడుతూ చేనేతలకు, నూతనపొదుపు నేతన్న భరోసా నేతన్న భద్రత మూడు పథకాలను ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో భేతి విమల సిద్దేశ్వర చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు, మచ్చ నరేందర్, వేముల మురళి, గుర్రపు బాలరాజు, గుండా కేశవులు, తడకపల్లి విఠోబా, గోలి బుచ్చిరాజు, వల్లాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన యూత్ సభ్యులు



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజపల్లికి చెందిన రెయిన్‌బో యూత్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి కావలసిన పలు అంశాలను వినతి పత్రం ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షుడు అంకంరాజు, భోగం అనూప్, హరిప్రసాద్, రాజుగౌడ్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

నవతెలంగాణ-పాలకుర్తి

హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే అక్రమ అరెస్టుకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ విమర్శించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి హామీలను అమలు చేయడం లేదంటూ సోషల్ మీడియా గిరిజన నాయకులు ప్రశ్నించినందుకే అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ధర్నాకార్యక్రమంలో కొడకండ్ల, దేవరుప్పుల, రాయపర్తి మండలాల అధ్యక్షులు సిందే రామోజీ, తీగల దయాకర్, నరసింహ నాయక్, జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ మోహన్ గాంధీ నాయక్, సుధీర్ రెడ్డి, దొంతమల్ల గణేష్, మాచర్ల ఎల్లయ్య లతోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పీవీఆర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని వనపర్తి పివిఆర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యార్థులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు, కైట్ లైన్‌పోటీలు, ఫ్లయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ శ్రీలతరెడ్డి, కరస్పాండెంట్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు వనమాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ రూ.20వేల విరాళం



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం నేలపోగులలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.20వేల విరాళం అందించారు. నేలపోగుల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గైని ప్రవీణ్ విజ్ఞప్తి మేరకు యూత్ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కలిసిన వారిలో పసునూరి సందీప్, నోముల వేణు, శ్రీకాంత్ తేరాల, గోలంకొండ నాగరాజు, గైని నవీన్, కోలా నవీన్‌లు ఉన్నారు.

మార్కండేయ జయంతి ఉత్సవాలకు విరాళం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మార్కండేయ జయంతిని పురస్కరించుకొని తన వంతు సహకారంగా బచ్చన్నపేట పద్మశాలి సంఘానికి సామాజికసేవ కార్యకర్త కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్ రూ.5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో వేముల బాలరాజు, మచ్చ నరేందర్, గుర్రపు బాలరాజు, భేతి కృష్ణమూర్తి , వేముల మురళి, శ్రీ రామ్, శ్రీహరి, గోలి బుచ్చిరాజు, మామిడాల పాండు, వల్లాల శ్రీనివాస్, గణపురం నాగేష్, వేముల రాములు, కుడికాల లక్ష్మణ్ , వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు బాలకిషన్ గౌడ్ మహాత్మ చారి పాల్గొన్నారు.

కోనారెడ్డి చెరువు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వర్ధన్నపేట

వ్యవసాయాన్ని పండుగ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు అన్నారు. శనివారం వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు తూము నీటిని రైతుల కోసం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడంతో కరెంట్ సమస్య లేకపోవడం, సన్నాలకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు రూ.500లు బోనస్ ఇస్తుండడం, రూ.2లక్షల రైతు రుణమాఫీ రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం ఎకరాకు రూ.12వేలకుపెంచడంపై రబీ సాగుపై రైతుల్లో ఆశలు చిగురించా యాన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, కిసాన్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవంధర్ రావు, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేటటౌన్ ప్రసిడెంట్ మైసా సురేష్, కౌన్సిలర్స్ సమ్మెట సుధీర్,తుమ్మల రవీందర్, మంచాల రామకష్ణ, మార్కెట్ డైరెక్టర్స్ కర్రమాలతిరెడ్డి,బచ్చు గంగాధర్ రావు, ప్రతి బాను, ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, ఎండి.అఫ్సర్, ఎండి అన్వర్, పోశాల వెంకన్నగౌడ్, బుద్ధ పెద్దన్న, పిన్నింటి అనిల్‌రావు,శ్రిపాది సతీష్,పులి శ్రీనివాస్, చిటూరి రాజు పాల్గొన్నారు

వేసవిలో విద్యుత్ సమస్యను అధిగమించేందుకు చర్యలు

- స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ రాంబాబు



నవతెలంగాణ-పాలకుర్తి/ కొడకండ్ల

వేసవిలో వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తూ, విద్యుత్ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టామని స్టేషన్ ఘన్‌పూర్ విద్యుత్‌శాఖ డీఈ రాంబాబు తెలిపారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం లోని కొడకండ్ల మండలం ఈడునూతుల 33/11 కేవి సబ్‌స్టేషన్‌లో 5ఎంవీఏ ట్రాన్స్ఫార్మర్ కు అదనంగా 5.0 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసి డీఈ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో ఏడునూతుల, నర్సింగాపురం, కాన్వాయ్ గూడెం, రంగాపురం ప్రాంతాల్లోని వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందుంతుందన్నారు. ఎలాంటి అంతరాయం కలగకుండా వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సబ్ డివిజన్ ఏడిఈ పి శ్రీనివాస్, ఎమ్మార్పీ ఏఈలు కుమారస్వామి, జవహర్ నాయక్, కన్స్ట్రక్షన్స్ ఏఈ రమేష్, కొడకండ్ల ఏఈ రాకేష్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ 2014ను అమలు చేయాలి

- హ్యాకర్స్ జోన్ ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు ఇవ్వాలి
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న



నవతెలంగాణ-జనగామ

స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ 2014ను అమలు చేయాలని, హ్యాకర్స్ జోన్ ఏర్పాటు చేసి, గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యా టల సోమన్న డిమాండ్ చేశారు. శనివారం జనగామ మున్సిపల్ పరిధిలో చిరువ్యాపారాలు నిర్వహించుకునే నిరుపేదలు స్థానిక అంబేద్కర్‌చౌరస్తా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు విజయేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆటల సోమన్న పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణంలో పండ్లు, కూరగాయలు, సోడాబండి తదితర తోపుడుబండ్ల సహకారంలో చిరువ్యాపారం చేసుకునే కార్మికులకు హాకర్స్‌జోన్ లేకపోవడం, కనీస సౌకర్యాలు లేకపోవడంతో రోడ్లపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అందకపోవడంతో ఆర్థికంగా తట్టుకోలేక ప్రైవేట్ ఫైనాన్స్ ఉచ్చులోపడి దోపిడీకి గురతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 చట్టం ప్రకారం ప్రతీ మున్సిపల్ పట్టణంలో హ్యాకర్స్ జోన్స్ ఏర్పాటు చేసి, వారికి గుర్తింపు కార్డులు, ప్రభుత్వం నుండి లక్ష రూపాయల రుణసౌకర్యం కల్పించాలని చట్టంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హాకర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి ప్రతి స్ట్రీట్ వెండర్స్ కు లక్ష రూపాయలు రుణసౌకర్యం కల్పించాలని, మున్సిపాల్టీ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల రోడ్లపై తోపుడుబండ్లు చిరు వ్యాపారాలు చేసుకోనివ్వకుండా అభివృద్ధిపేరుతో ఇబ్బందులు పెట్టడం సరికాద న్నారు. మున్సిపల్ అధికారులు గతంలో స్ట్రీట్‌వెండర్లకు గుర్తింపుకార్డులు ఇచ్చారు కానీ రెన్యువల్ చేయడం లేదన్నారు. వెండర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నప్పటికి మున్సిపల్ అధికారులు వాటిని బేకతార్ చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైందికాదన్నారు. వెంటనే జిల్లాకలెక్టర్ పర్యవేక్షణలో వెండర్స్‌తో వెండర్ కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా రుణాలు అందించాలని వారుకోరారు. లేనియెడల పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కమిటీ సభ్యులు మల్లేష్, రాజ్ తోపుడుబండ్ల చిరువ్యాపారుల సంక్షేమ సంఘం కన్వీనర్ మెండే రమేష్, కో-కన్వీనర్ శంకర్, సునీత, పద్మ, మధు, ధానమ్మ, లక్ష్మి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం : ఝాన్సీరెడ్డి

- పాలకుర్తి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- డిప్యూటీ సీఎం, టీపీసీసీ అధ్యక్షులను కలిసిన ఝాన్సీరెడ్డి





నవతెలంగాణ-పాలకుర్తి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే విజయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌లను వేరువేరుగా హైదరాబాదులో ఝాన్సీరెడ్డి దంపతులు కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. గత 15ఏళ్లుగా నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. సమస్యలను పరిష్కరించేందుకు పాలకుర్తి నియోజకవర్గంపై దృష్టిపెట్టి నిధులను కేటాయించాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. టీపీసీసీ మార్గదర్శకాలతో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేస్తూ కార్యకర్తలకు వెన్నంటి ఉంటున్నామని వివరించారు.

స్పందించిన డిప్యూటీసీఎం మల్లు భట్టివిక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌లు పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి వెన్నంటి ఉంటామని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారని తెలిపారు.

ఎమ్మెల్యే సహకారంతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు : రాపాక

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో ఆలేటి ఎల్లవ్వ ఆలయం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఆలేటి ఎల్లవ్వ ఆలయం వద్ద విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్‌నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని కోరడంతో వెంటనే స్పందించి వెంటనే ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారన్నారు. విద్యుత్ శాఖ అధికారులు శనివారం ఎల్లవ్వ ఆలయం వద్ద యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పనులను చేపట్టి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈనెల 15న ఆలేటి ఎల్లవ్వ జాతర సందర్భంగా ఏర్పాట్లను ఎస్సై దూలం పవన్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఆలయానికి వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. జాతర సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. 15న జరిగే జాతర సందర్భంగా ఆలయంలో కొబ్బరికాయల విక్రయం, దుకాణాల ఏర్పాటు, పార్కింగ్, ప్రత్యేక దర్శనాల కోసం నిర్వహించిన వేలంపాటలో ఆలయానికి రూ.1.15 లక్షల ఆదాయం వచ్చినట్లు తాజా మాజీసర్పంచ్ జలగం నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడుజలగంకుమార్, మార్కెట్ డైరెక్టర్ బానోతు రమేష్‌నాయక్, బత్తిని సురేష్, నాయకులు కే శ్రీనివాస్, పెండుంట వెంకట చారి, సుడిగాల యాకయ్య, శివరాత్రి కొమురయ్య, మాదరాజు యాకయ్య, కుంట శ్రీనివాస్, మందమల్లయ్య, జిట్టబోయిన నరసింహ, కొండ శ్రీను, జంపాల అనిల్, ఉడుత నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి



నవతెలంగాణ-నయీంనగర్

మత్స్యకారుల సమస్యలపై ఈనెల 23న జిల్లా సదస్సు జరుగుతుందని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్, అఖిల భారత మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం కేంద్ర కమిటీ సభ్యురాలు కొప్పు పద్మ పిలుపునిచ్చారు. టీఎంకెఎంకేఎస్ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం రాంనగర్‌లోని సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై కొప్పు పద్మ మాట్లాడుతూ ఈ నెల 23న మత్స్యకారుల సమస్యలపై నిర్వహించే జిల్లా సదస్సు మత్స్యకా రులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, వాటిపరిష్కారం కోసం, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కావున మత్స్య కారులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని పద్మ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్‌లో రూ. 5000 కోట్లు కేటాయించాలని, మత్స్యకారులను ఆదుకోవడానికి ప్రతీ మత్స్యసొసైటీకి రూ.10లక్షల ఆర్థికసహాయం అందించాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి మత్స్యకారునికి నెలకు రూ.5 వేలు పింఛన్ మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం సరైన సమయంలో పోయక పోవడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని కావున మత్స్య సొసైటీ బ్యాంక్ అకౌంట్‌లోకే నేరుగా డబ్బులు జమచేయాలని కోరారు. ఇతర వృత్తిదారులు లాగా వత్తి పెన్షన్ 50 ఏళు దాటిన మత్స్యకారులందరికి ఇచ్చి వారికి అండగా నిలబడాల్సిన అవసరం వుందని, వృత్తిచేస్తూ ప్రమాదంలో మరణించిన కుటుంబాలు, కుటుంబ పెద్దను కోల్పోయి వీధినపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ,ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న ఎక్స్‌గ్రేషియోలు నేటికి వందలాది కేసులు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు, కుంటలను శాటిల్కెట్ సర్వే చేసి ఎఫ్‌టిఎల్ హద్దులు నాటి, హైడ్రాలాంటి చట్టాలను రాష్ట్రవ్యాప్తంగా అమలుచేసి భూకబ్జాదారుల నుండి చెరువులను రక్షించాలన్నారు. పెట్టుబడికోసం ప్రతి మత్స్య సొసైటికి రూ.10లక్షల ఆర్థిక సహాయం అందించాలని. మత్స్య మహిళా సొసైటీలకు చేపల వంటకాలు, పచ్చళ్లు, ఇతర అనుబంధ ఉత్పత్తులపై శిక్షణ ఇచ్చి ఉపాధికల్పనకు ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకోవాలన్నారు. మత్స్యకారులకు ఇండ్లు లేక చిన్న, చిన్న ఇండ్లలో కాపురాలు చేయలేక అవస్థలుపడుతున్నారని, ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు మత్స్యకారులకు మంజూరి చేయాలని డిమాండ్ చేసారు. సమావేశ అనంతరం సదస్సు కరపత్రం ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో టిఎంకెఎంకెఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి మోరె కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు దువ్వ సమ్మక్క, జిల్లా కమిటీ సభ్యులు పోలు వనమ్మ, విక్రమ్, గోల్కొండ హిమబిందు, సక్కుబాయి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహనగర పాలక సంస్థ పరిధి 23వ డివిజన్ పరిధి కొత్తవా డలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు మాజీ కార్పొరేటర్ ఎలుగంలీలావతి సత్యనారాయణ ఆధ్వ ర్యంలో శనివారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత బీమాను త్రిఫ్ట్ ఫండ్‌జీవో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ యెలుగం రవిరాజ్, మా చర్ల సదానందం, వంగమొగులి, వంగ లలిత, రజిత, సమతా, అశోక్, మొగుళి, సాంబయ్య పాల్గొన్నారు.



మృత్యువులోను వీడని బంధం

- వృద్ధదంపతుల మృతిలో తీగారం గ్రామంలో విషాదం



నవతెలంగాణ-పాలకుర్తి

మరణంలో వారిద్దరిది విడదీయరాని బంధం. పెళ్లి చేసుకున్న ప్పటినుండి కలిసి జీవించిన ఆ దంపతులు వృద్ధాప్యంలోనూ గంటల వ్యవధిలో కలిసే మరణించిన సంఘటన శనివారం మండలంలోని తీగారంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తీగారం గ్రామానికి చెందిన బైకానీ సోమక్క, కొమురయ్య వృద్ధదంపతులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సోమక్క శుక్రవారం సాయంత్రం మృతి చెందడంతో సోమక్క మరణవార్తను జీర్ణించుకోలేక కొమరయ్య శుక్రవారం ఉదయం మృతి చెందాడు. భార్యాభర్తలు కలిసి గంటలవ్యవధిలో మరణించటంతో మండలంలోని తీగారంలో విషాదం నెలకొంది. మరణంలోను వృద్ధ దంపతులు కలిసే మృతి చెందడం గ్రామస్తులను కంటతడి పెట్టించింది. వృద్ధదంపతుల మృతితో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్‌యాదవ్‌లు పార్థివదేహాలపై పూలమాలవేసి నివాళులు అర్పించి వృద్ధ దంపతుల మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు కుమార్,నాయకులు మొగుళ్ళ కుమార్, రాజిరెడ్డి, తీగారం కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు.

సీఎం రేవంత్ రెడ్డిది అరాచక పాలన



నవతెలంగాణ-జనగామ

సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అక్రమ అరెస్టు చేసిన యూట్యూబర్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ యూట్యూబర్ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తనఛానల్‌లోప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందున సీఎం కక్షసాధింపు ధోరణిలో అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలపై సీఎం ఎన్ని అక్రమకేసులు పెట్టినా ఎదుర్కొంటామని కానీ అమాయక ప్రజలను కేసుల పేరిట ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాళ్ల సురేష్ రెడ్డి, పసుల ఏబేల్, జూకంటి శ్రీశైలం, ఉల్లెంగుల సందీప్‌లు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్‌గా యాకయ్య గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా కన్వీనర్‌గా మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన మొలుగూరి యాకయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం పాలకుర్తిలో ఏర్పాటుచేసిన ఉద్యమకారుల ఐక్యవేదిక సమావేశంలో ఐక్యవేదిక జిల్లా కో-కన్వీనర్‌గా మం డలంలోని ముత్తారంకు చెందిన నలమాస రమేష్‌గౌడ్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ గా సిరిసన్న గూడెం గ్రామానికి చెందిన సంఘీ వెంకన్న, కో కన్వీనర్‌గా విసునూరుకు చెందిన మాటూరి యాకయ్యగౌడ్, పాలకుర్తి నియోజకవర్గం కో-ఆర్డినేటర్‌గా చెన్నూరుకు చెందిన నారగోని ఎల్లయ్యగౌడ్, మండల అధ్యక్షునిగా పాలకుర్తికి చెందిన అనుమూల అంజిరావు, ఉపాధ్యక్షునిగా మామిండ్ల సోమయ్య, ఉద్యమకారులసంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షునిగా కారుబోతుల సోమయ్యగౌడ్, మండల అధ్యక్షునిగా బల్గుల సోమ నరసయ్య, కార్యదర్శిగా గుగ్గిళ్ళ ఎల్లయ్య, కారుబోతుల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లాకన్వీనర్ మొలుగూరి యాకయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పోరాటం మరువలేనిదన్నారు. కాంగ్రెస్‌ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ-లింగాలఘణపురం/బచ్చన్నపేట

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మీసొంత ప్రాంతాలకి ప్రయాణమై వెళుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బచ్చన్నపేట, ఎస్ఐలు ఎస్‌కె.హమీద్ పలు సూచనలు తెలిపారు. శనివారం వారు వేరువేరుగా ఆయా మండల కేంద్రాల్లో విలేకరులతో మాట్లాడుతూ ఇంట్లో విలువైన ఆభరణాలను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, అవసరమైతే లాకర్స్‌లో ఉంచడం ఉత్తమం అన్నారు. ముఖ్యమైన పత్రాలను సెల్ ఫోన్లో కానీ, మెయిల్ ఐడిలో కానీ కాపీ చేసుకోవాలి అని తెలిపారు. ఇంటికి తాళంవేసే క్రమంలో జాగ్రత్తలు వహించుకోవాలి. స్మార్ట్ లాక్స్ వినియోగించడం వల్ల ఇంట్లోకి దొంగలు రావడానికి ఆస్కారం ఉండదన్నారు. సీసీ కెమెరాలు ఉపయోగించుకోవడం కూడా మీ ఇంట్లో దొంగతనం జరగకుండా దోహదపడతాయన్నారు. ప్రయాణమై వెళుతున్నప్పుడు మీఒంటిపై ఉన్న ఆభరణాలు స్నాచింగ్‌ల ద్వారా అపహరణ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీలగేజీ బ్యాగులలో డబ్బులు, విలువైన ఆభరణాలు ఉన్నప్పుడు దొంగలు మీ దృష్టి మళ్లించే పనులు చేస్తారని గమనించి అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రయాణాలు చేస్తూ బస్సులలో, రైళ్లలో నిద్రిస్తున్న సమయంలో మన వస్తువులు అపహరణకు గురయ్యేఅవకాశాలు ఉంటాయి, కనుక కుటుంబ సభ్యులు ఎవరైనా ఒకరు గమనించుకుంటూ ఉండాలి. ప్రయాణమై ఊరు వెళుతున్నప్పుడు మన ఇంటి చుట్టుపక్కల వాళ్లకి సమాచారం అందించడం మంచిది అని పేర్కొన్నారు.

భద్రత,రక్షణ కల్పించడంలో పోలీసు శాఖ సేవలు ఎప్పుడు అందుబాటులోనే ఉంటాయి. అయినప్పటికీ ప్రజలు వ్యక్తిగత బాధ్యత వహించ డం చాలా అవసరం అని తెలిపారు.

ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎస్ఆర్‌నగర్‌లో ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఏనుమాముల సిఐ రాఘవేందర్ తెలిపారు. శుక్రవారం ఎస్ఆర్ నగర్‌లోని సర్వేనెంబర్ 195లోని 150గజాల ప్రభుత్వ భూమిలో పల్లకొండ చందు, ముక్తార్ పాషా అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మొరం పోసి చదును చేశారు. ఈ విషయంపై వరంగల్ గిర్దవర్ కృష్ణమూర్తి ఫిర్యాదు చేయగా చందు, ముక్తార్ పాషాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాఘవేందర్ తెలిపారు.

16నుంచి అన్నారం దర్గా ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 16 నుండి మూడు రోజుల పాటు జరగనున్నాయని వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్ శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ నెల 16న గంధం, 17న దీపారాధన, మహాన్నదాన కార్యక్రమం,18న కత్ములు ఖురాన్ తో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం వక్ఫ్ బోర్డు ద్వారా 8.50లక్షలు మంజూరు అయ్యాయని, ఆ నిధులతో, దర్గా అలంకరణ, ఉత్సవాలకి వచ్చే భక్తుల కోసం మెరుగైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో దర్గా సిబ్బంది ముంతాజ్, ఆజాద్, దర్గయ్య ఫెరోజ్, దర్గా ముజావర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికాస్ విద్యాసంస్థల్లో ఘనంగా ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణంలోని వికాస్ జూనియర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ బిక్కీ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన్ బిక్కి ఇందిరా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి వీరయ్య హాజరై మాట్లాడారు. దేశంలో ముగ్గులు మహిళల హక్కు అని మహిళలు చుక్కలు పెడుతూ ఆ చుక్కలను జాగ్రత్తగా కలుపుతూ తమ ఇండ్లలో ఇంటి ముందు ఎంతో అందంగా ముగ్గులు వేసుకుంటారని దానివలన వారిలో క్రమశిక్షణ ఎంతో ఓర్పు కలిగి తమ జీవితాన్ని తమ కుటుంబాన్ని తీర్చిదిద్దుకుంటారని తెలియజేస్తూ ముగ్గుల పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలలో విజయం సాధించిన వారికి మొదటి బహుమతి పి. శ్రీజ కు 500, ద్వితీయ బహుమతి బి. అంజలికి 300 తతీయ బహుమతికి జి. స్వాతికి 200 అందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఏ .సునీత, సిహెచ్ .వెంకటేశం, నీలం. వెంకన్న, రడం. సారంగం ,డి .నాగ ,విజయ్, నరేష్, రాజు, బిక్షపతి, టి .యాకన్న, రామకష్ణ పాల్గొన్నారు



వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలి

నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్‌బాబు

నవతెలంగాణ నెల్లికుదురు

ప్రతి వాహనదారుడు రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని నెల్లికుదురు ఎస్సై చిర రమేష్ బాబు సూచించారు. శనివారం మండల కేంద్రంలో బైక్ వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్, హెల్మెంట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు బైక్ దారుడు రోడ్డు నియమాలు పాటించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గుంటుక యాకన్న కానిస్టేబుల్ రమాదేవి శిరీష తోపాటు కొంతమంది ఉన్నారు.



బంజరతండాలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ

నవతెలంగాణ-కురవి

కందికొండ శివారు బంజర తండాలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాణోత్ బిల్యానాయక్ అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ బంజర తండాలో పార్టీ జెండా ఆవి ష్కరించి ప్రజలకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాత ప్రభుత్వమని, పేదల ప్రభుత్వమని, రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమం శరవేగంగా ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు బలగాని శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి అవిరే మోహన్ రావు,జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, బండి లక్ష్మారెడ్డి, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్, అయ్యగారిపల్లి గ్రామ అధ్యక్షుడు దొంగల జనార్ధన్ రెడ్డి, కందికొండ గ్రామ అధ్యక్షుడు దువ్వ సైదులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సలహాదారుడు వేంకు ఘన స్వాగతం

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డికి శనివారం నెల్లికుదురు మండల క్రాస్ రోడ్డు వద్ద మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి కేసముదంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి వెళ్తున్న క్రమంలో ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించి మండల సమస్యలపై వివరించామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాయిని శ్రీపాల్‌రెడి , బొమ్మెజు అనిల్, ఈసంపల్లి వెంకటేష్, పట్నం శెట్టి నాగరాజు, పెరుమాండ్ల జగన్ బాబు, సొంటిరెడ్డి అశోక్‌రెడ్డి, ఎండి మౌలానా, జి జితేందర్ నాయక్, నీరుడు బిక్షంరెడ్డి, బండ ఉపేందర్, డబ్బాట మల్లయ్య, మంగి మల్లయ్య, రామచంద్రారెడ్డి, ఇసంపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్

నవతెలంగాణ-కురవి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విఫలమైందని, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు మంజూరి చేయకపోవడం శోచనీయమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం సిపిఐ కురవి గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డ్స్, ఆసరా పెన్షన్లు సంవత్సరాల తరబడి ఇవ్వకుండా తాత్సరం చేయడంతో అనేక మంది పేదలు ఇబ్బందులు పడ్డారని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెబుతుందే తప్ప ఆచరణలో తెల్ల రేషన్ కార్డ్స్ ఆసరా పెన్షన్లు మంజూరు చేయకపోవడం విడ్డూరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ సభల ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతాంగానికి రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీని పరిపూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ శత జయంతి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాలను సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న గ్రామ కార్యదర్శి తురక రమేష్, కన్నె వెంకన్న, బొల్లం ఉప్పలయ్య పాల్గొన్నారు.



19న మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర 2వ మహాసభ

నవతెలంగాణ-మరిపెడ

మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యను చర్చించేదుకు జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం కోసం తరలిరావాలని టియు సిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం మరిపెడ పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు బానోత్ రాంలాల్, వెంకన్న, హరి, బోపుషింగ్, రాములు, మోహన్, వెంకన్న, శివాజీ, ప్రసాద్ , మహేందర్, నీలమ్మ,పద్మ, విజయ,లక్ష్మీ, వెంకటమ్మ, పాల్గొన్నారు.



తొర్రూరు : మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యను చర్చించేదుకు నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం తోరూర్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ జనవరి 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఏర్పుల మహేందర్, మంగళపల్లి ప్రసాద్, అరవపల్లి వెంకన్న, మున్సిపాలిటీ అధ్యక్షుడు రామస్వామి, కుమార్, బిక్షపతి, శ్రీరాములు, మురళి, వెంకన్న, యాకయ్య, వెంకన్న, మోహన్, సుధాకర్, లక్ష్మీ, వెంకటమ్మ,వెంకట లక్ష్మీ, సుగుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గుండెపూడి మాజీ సర్పంచ్ మరియమ్మ మతి

నివాళులు అర్పించిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గార్ల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు, గుండెపూడి మాజీ సర్పంచ్ మేడే మరియమ్మ (90) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా శనివారం సీపీఐ(ఎం) డోర్నకల్ జిల్లా, మండల నాయకులు శనివారం మరియమ్మ మృతదేహంపై ఎర్రజెండాను కప్పి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. మరియమ్మకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ నివాళులు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొమ్మన అశోక్‌కుమార్, మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాసరావు, సిఐటీయు మండల కార్యదర్శి దాసరి మల్లేశం, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి నవాబ్, పట్టణ నాయకులు బండారు మురళి, బీఆర్ రమణ, పండగ ఉపేందర్, బడేటి లింగస్వామి, మంద వీరన్న, ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.



విద్యతో పాటు క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

సంక్షేమంలో కే సముద్రం మండలానికి పెద్దపీట
సీఎం సలహాదారుడు వేంనరేందర్‌రెడ్డి
రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ క్రీడోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

విద్యతో పాటు క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, సంక్షేమంలో కే సముద్రం మండలానికి పెద్దపీట వేస్తున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారుడు వేంనరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సాయంత్రం రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తన నాన్న, అన్నయ్య చెన్నా కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి మెమోరియల్ కబడ్డీ క్రీడోత్సవాలను ప్రారంభించినందున వారి స్మారకంగా మోడరన్ కబడ్డీ క్రీడోత్సవాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. క్రీడా అనేది విద్యలో ఒక భాగంగా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరిక అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్రస్థాయి వరకు సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహణ చేసి రాష్ట్రస్థాయిలో కూడా బహుమతులు అందజేసినట్టు చెప్పారు. కే సంద్రం మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు మౌలిక వసతుల కోసం ప్రహరీ గోడ, తరగతి గదుల నిర్వహణ, కంప్యూటర్ ల్యాబ్ కోసం రూ.2 కోట్ల రూపాయలతో ప్రతి పాదనలను తప్పకుండా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. విద్యాపరంగా ఈ ప్రాంత అభివృద్ధికి మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్‌తో పాటు ఈ ప్రాంతానికి అభివృద్ధి చేయడానికి సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. కేసంద్రం మున్సిపాలిటీ ఏర్పాటైన వెంటనే 30పడగల ఆసుపత్రి మంజూరు చేస్తామని చెప్పినప్పటికీ ప్రజల కోరిక మేరకు 50పడకల ఆసుపత్రికి ప్రతిపాదనలు పంపామన్నారు. కే సంద్రం మున్సిపాలిటీ ఒక మోడల్ మున్సిపాలిటీగా ఏర్పాటుకు ప్రజలందరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర కన్వీనర్ రామ్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, పోలీస్ శాఖ అధికారి జితేందర్‌రెడ్డి, నాయకులు బండారు దయాకర్, యాదవరెడ్డి, రమేష్‌నాయక్ మర్రి రంగారావు, పిసి సభ్యులు దస్రు నాయక్, సునావత్ రాధా, తోట వెంకన్న, శ్రీనివాస్ ఒద్దిరాజ్ కిషన్, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, రమేష్, కొట్టం రాము, సంకపల్లి నారాయణరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కొమ్ము రాజేందర్, ఐలయ్య పాల్గొన్నారు.



స్వయం ఉపాధితో యువత అభివృద్ధి చెందాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య

నవతెలంగాణ-మరిపెడ

స్వయం ఉపాధితో యువతి యువకులు అభివృద్ధి చెందాలని సీపీఐ(ఎం) మహబూబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీసాయి తేజ ఎంటర్ప్రైజెస్ షాపును బోడపట్ల రాజశేఖర్ స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసుకోగా ఆ షాపును శేఖర్ తల్లి బోడ పట్ల లక్ష్మమ్మతో కలిసి వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్వాల వీరయ్య మాట్లాడుతూ యువతీ యువకులు మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు లోను కాకుండా కుటుంబం, సమాజ సేవ, దేశభక్తి అభ్యుదయ భావాలు కలిగి మంచి లక్షణాలతో ముందు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, రైతు సంఘం మండల నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, గుండెపుడి శాఖ కార్యదర్శి షేక్‌షరీఫ్, తిరుమలాయపాలెం సీపీఐ(ఎం) మండల నాయకులు కొలిశెట్టి స్వామి, వెంకటేశ్వర్లు, నాగరాజు, సుధాకర్, గణేష్, వెంకటేష్, మరిపెడ, టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న, కెవిపిఎస్ మండల నాయకులు బాణాల ఎల్లయ్య, బంధుమిత్రులు వెంకన్న బాబు, మల్లయ్య, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



గొల్ల కురుమలు రాజకీయ, ఉద్యోగ రంగాల్లో ఎదగాలి

నెల్లికుదురు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్‌బాబు
జీఎంపీఎస్-2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

గొల్ల కురుమలు ఆర్థికంగా రాజకీయ, ఉద్యోగ రంగాల్లో ముందుండాలని నెల్లికుదురు సబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు అన్నారు. శనివారం నెల్లికుదురు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై రమేష్‌బాబు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ మాట్లాడుతూ గొల్ల, కురుమలు ఆర్థికంగా ఎదిగేందుకు గొల్ల, కురుమలు ఉద్యోగ వ్యాపార రంగాలతో పాటు రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నారని, రానున్న రోజుల్లో గొల్ల కురుమలు అన్ని రంగాలతో పాటు రాజకీయ, ఉద్యోగ రంగాల్లో కూడా ఎదగాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ దుబార్ల సాయిలు జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మన బోయిన యాకయ్య జిల్లా సహాయ కార్యదర్శి మంచాల హరీష్, తొర్రూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కసినబోయిన విజయ్‌యాదవ్, మండల అధ్యక్షులు ఆకుల రాజు, మండల కార్యదర్శి కొమ్మనబోయిన వెంకన్న, నెల్లికుదురు గ్రామ సొసైటీ అధ్యక్షులు మంచాల వెంకన్న మునగలవిడు సొసైటీ అధ్యక్షులు దేశబోయిన ఎల్లయ్య, కవటి యకయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





గ్రామీణ క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలో ఎస్సై సతీష్‌గౌడ్

నవతెలంగాణ-మరిపెడ

సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న క్రీడ స్ఫూర్తిని కొనసాగించాలని ఈ క్రీడలు యువతీ యువకులకు ఎంతో దోహదపడతాయని మరిపెడ ఎస్సై సతీష్ గౌడ్ అన్నారు. శని వారం మండ లంలోని గిరిపురం గ్రామంలో అంబేద్కర్ యువసేన సంఘం ఆధ్వ ర్యంలో నిర్వ హించిన మండల స్థాయి క్రికెట్ టోర్న మెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఎస్సై సతీష్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించి పూలబొకే ఇచ్చారు. అనంతరం టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంటులో పాల్గొంటున్న యువకులు ఓటమి గెలుపును సహజంగా తీసుకోవాలని, కక్ష సాధింపు చర్యలకు ఉండవద్దన్నారు. అంతేగాక యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, నూతన వాహన చట్టం ప్రకారంగా యువకులు నడుచుకోవాలని, ఇటీవల వచ్చిన చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోబహుమతుల దాతలు పివిఆర్ఎస్ శాస్త్రి, కిరాణం, పరశురాములు, పట్ల మల్లయ్య, సోమ శ్రీనివాస్, టోర్నమెంట్ ఆర్గనైజర్లు-రమేష్, మహేందర్, పరశురాం రామకృష్ణ, ప్రసాద్, ఉపేందర్, రాంబాబు, వంశీ, గ్రామస్తులు రంగన్న, ప్రసాద్ ఉన్నారు.

జిపి సిబ్బంది సమస్యల పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు ఇస్తూ తమ సమస్యలు పరిష్క రించాలని సీఎం రేవంత్ రెడ్డి సలహా దారుడు వేం నరేందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించినట్లు తెలం గాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సీఐటీయూ) మహ బూబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య తెలిపారు. శనివారం కేస ముద్రం మండలంలో నెల్లికుదురు మండల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. చాలీచాలని వేతనాలతో తాము భార్య పిల్లలు పోషించుకోవడం చాలా ఇబ్బందిగా ఉందని విన్నవించారు. దీనికి వేం నరేందర్‌రెడ్డి స్పందించి పెండింగ్ వేతనాలు విడతల వారిగా వస్తాయని, ఇప్పటి నుండి వేతనాలు రెగ్యులర్‌గా 15వ తేదీ లోపు వచ్చేటట్లు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ వెంకన్న, బి వెంకన్న, జి రాంకోటి, వరంగల్ జిల్లా ఖానాపురం మండలం నుండి బిక్షం, ఉస్మాన్ పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టుల వినతి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలో అర్హులైన జర్నలిస్టులకి ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారుడు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) స్టేట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కేసముద్రం మండలంలో చాలా ఏళ్ళుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న వర్కింగ్ జర్నలిస్టులకి ఇండ్ల స్థలాల కోసం అధికారులకు, ప్రజా ప్రతి నిధులకు మొరపెట్టు కుంటున్నా ఇప్పటి వరకు ఒక్కరికి కూడా స్థలం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల క్రితం జర్నలిస్టులకి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించినప్పటికీ మొండిచేయి చూపిందన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో అర్హులైన జర్నలిస్టులకి ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని వేం నరేందర్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వేల్పుల రాజేశ్వర్ రావు, దూదికట్ల రామాచారి, కొండ్రెడ్డి యాకుబ్‌రెడ్డి, బండారు మధు, శాగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



వ్యాపారంలో లాభ నష్టాలను ఎదుర్కోవాలి

-స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ నారెడ్డి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

యువత వ్యాపార రంగంలో రాణించా లంటే దాంట్లో వస్తున్న లాభాల నష్టాలను ఎదుర్కోవాలని స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ నారెడ్డి సుదర్శన్‌రెడ్డి అన్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామంలో పునర్వి కిరణం దుకాణాన్ని సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా స్వతంత్రంగా ఆర్థికంగా అభివృద్ధి కావడానికి కృషి చేయాలన్నారు. రానున్న కాలమంతా ఆర్థిక అసమానతలు ఉంటాయన్నారు. అనవసరంగా డబ్బుఖర్చు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని యువతకు సూచించారు. కార్యక్రమంలో ప్రొప్రైటర్ ఎడెల్లి మహేష్- మహీతి, నారెడ్డి కవిత, నారెడ్డి శేఖర్ రెడ్డి, నారెడ్డి రాంరెడ్డి, ఈదుల మహేశ్వరి ప్రభాకర్, లావణ్య ,సురేష్, వెంకన్న, సతీష్, సునీత, కృష్ణ, జ్యోతి, లలిత తదితరులు ఉన్నారు.



సెలవుల సమయంలో పిల్లలను జాగ్రత్త పరచాలి

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులు ఎంత పనిలో ఉన్నా పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు.పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని, ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు. మైనర్లకు బైక్‌లు ఇవ్వొద్దని, మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దు సూచించారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపొద్దని, ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలన్నారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మనసంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలని సూచించారు. పిల్లలకు ఆసక్తి గల అంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన శిక్షణ ఇప్పించాలన్నారు.



'కిన్నెర మల్లయ్య'కు ఘన సన్మానం

నవతెలంగాణ-కురవి

కురవి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలితర ఉద్యమ నాయకులు కిన్నెర మల్లయ్య సామాజిక,దళిత ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించి తెలంగాణ ఉద్యమంలో తనవంతు పాత్రతో కీలకంగా పని చేశాడు. ఈ నెల 5న సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ప్రకటించిన 2025 ఎక్సలెన్సీ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం మండలకేంద్రంలో మల్లయ్యను తెలంగాణ ఉద్యమ కళాకారుడు పేర్ల గణేష్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీశైలం, నల్లెల్ల గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మలగంటి కృష్ణమూర్తి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిరియాల శ్రీనివాస్, జర్నలిస్టు మిత్రులు గండమల రోశయ్య, పిడమర్తి ఉపేందర్, కురవి సోషల్ మీడియా ప్రతినిధి దడిగల రవి ఘనంగా సన్మానించారు.



ఆలయ అభివృద్ధికి రూ.లక్షా111 విరాళం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోనిశ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం మండల కేంద్రానికి చెందిన భరతపురం రాములు దంపతులు రూ.లక్షా111లు విరాళంగా అందజేసినట్టు ఆలయ పూజారులు వెంకటేశ్వరశర్మ, చంద్రప్రకాష్ శర్మలు తెలిపారు. శనివారం ఆ గ్రామానికి చెందిన వెన్నాకుల శ్రీనివాస్, వళ్లపు నాగరాజ్, మద్ది ఉప్పలయ్యతో కలసి ఆలయ పూజారికి అందించినట్టు తెలిపారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలోని హై స్కూల్‌లో 2005-06బ్యాచ్ పదో తరగతికి చెందిన 72మంది పూర్వ విద్యార్థులు, 12మంది ఉపాధ్యాయులతో కలిసి శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 18ఏండ్ల తర్వాత నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన నాటి గురువులు హై స్కూల్ హెచ్ఎం లక్ష్మీనారాయణ, సంజీవరెడ్డి, కరుణ సాగర్, అంకం శ్రీనివాస్, కృష్ణమూర్తి ,లచ్చిరెడ్డి, అలీ, బ్రహ్మయ్య , మౌలానా, శేషవల్లిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



లాల్ బహదూర్‌శాస్త్రి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-ఇనుగుర్తి

ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, గాంధీవాది భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 59వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలోని శాస్త్రి విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ లాల్ బహదూర్‌శాస్త్రి నిరాడంబరమైన పరిపాలన కొనసాగించారని, నేటి నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పప్పుల వెంకన్న, ఉపాధ్యక్షుడు నాగెల్లి సుధీర్, బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, పప్పుల వెంకన్న, దేవేందర్‌రెడ్డి, గండు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



నేడు బ్లడ్ డోనర్స్ క్లబ్ వార్షికోత్సవం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ 5వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆ క్లబ్ కన్వీనర్ చింత కొండలరావు, కో-కన్వీనర్ వంగూరి ప్రణయ్‌కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బస్‌స్టేషను ప్రాంగణంలో ఉదయం 11గంటలకు నిర్వహించనున్న వేడుకల సందర్భంగా తలసీమియావ్యాధితో బాధపడుతున్న పిల్లలకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యువత, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు, యువజన సంఘాల నాయకులు పాల్గొని చిన్నారులకు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు ఇస్తామని ప్రకటించడం పట్ల కారోబార్ల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి సునీల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో హర్షం వ్యక్తం చేశారు.

తొర్రూరు : తొర్రూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్, మండల అధ్యక్షుడు వంగ అమరేందర్ మాట్లాడారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం జనవరి 12, 2025
www.navatelangana.com

జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

ప్రజా సంఘాల నాయకులు డిమాండ్

నవతెలంగాణ-మహదేవపూర్



కాటారంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం పత్రిక విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్ రాదండి దేవేందర్ కామర గట్టయ్య మాట్లాడుతూ, దేశంలో నానాటికి పత్రిక స్వేచ్ఛ దిగజారుతున్నదని నిజాన్ని నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని దీంట్లో భాగంగానే చంద్రకర్ హత్య జరిగిందని పేర్కొన్నారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రం బస్తర్లో ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముఖేశ్ చంద్రకర్ బస్తర్ జంక్షన్ పేరిట యూట్యూబ్ ఛానల్ ద్వారా అక్కడి ఆదివాసి ప్రజలపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మారణకాండను, అభివృద్ధి పేరుతో రాష్ట్రంలోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న విధానాన్ని తన వార్తలు ద్వారా సమాజానికి తెలియజేస్తున్నాడని అన్నారు. ఆదివాసుల పైన దళితుల పైన, మైనార్టీల పైన మిషనరీలపైన జరుగుతున్న దాడులను వార్తల రూపంలో చూపిస్తున్నాడని అన్నారు. ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పైన పైన జరుగుతున్న దాడులను, హత్యలను అరికట్టాలని, జర్నలిస్టుల భద్రత కోసం కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు.



ప్రజా విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం కాంగ్రెస్

మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి

నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఈనాడు రైతు సుఖంగా లేడని సంవత్సర కాలంలోనే ప్రజా విశ్వాసం కోల్పోయిన మొదటి ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం తీరును విమర్శించారు. శనివారం మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో మాజీ శాసనసభ్యుడు పుట్ట మధు తో కలిసి చిన్న కాళేశ్వరం కాలువలు రైతులకు కోల్పోతున్న భూములను పరిశీలించారు అనంతరం రైతులతో అడిగి వివరాలు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అధికారం కల్పించిన వారి పట్ల భిన్నంగా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు. 1956 నుండి 2014 వరకు జరిగినటువంటి కాంగ్రెస్ పాలన కాలంలో ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ఏ రోజు కూడా రైతు సుఖంగా లేడని అన్నారు అనేక సందర్భాలలో రైతు పడే కష్టాలు విత్తనం వేసిన దగ్గర నుండి కాయ కోసే వరకు పడే గోస తో వ్యవసాయం దండగ అని గత కాంగ్రెస్ పాలన కాలంలో చూసామని అన్నారు తెలంగాణ రాష్ట్రం ప్రజలు బాగుపడాలని సంకల్పంతో అకుంఠితమైన దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం చేసినటువంటి ప్రతి నిర్ణయం తో రైతు గుండె మీద చేయి వేసుకొని ప్రశాంతంగా ఉండడానికి స్వర్ణయుగాన్ని ఆవిష్కరించిన నాయకుడు కేసీఆర్ అన్నారు. కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టు నిర్మాణం చేయడం కరెంటు విషయంలో చెరువుల విషయంలో కొనుగోలు కేంద్రాల విషయంలో ప్రత్యేకమైన నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. రైతులు తమ సమస్యలను పరిష్కరించుకునే దిశగా ఏర్పాటుచేసిన రైతు వేదికలు దేశంలో ఎక్కడ లేవని అన్నారు రైతు బాగుంటేనే తెలంగాణ బాగుంటుందనే ప్రత్యేక నిర్ణయాలు తీసుకుని కేసీఆర్ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటే నేడు ఇక్కడ జరుగుతున్నటువంటి దుర్మార్గపు ఆలోచనలతో గడచిన సంవత్సరం కాలంగా రైతుల జీవితాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం తమను గెలిపిస్తే పంటకు 7500 ఇస్తామని, రెండు లక్షల రుణమాఫీ మీద మొదటి సంతకం పెడతానన్న రేవంత్ రెడ్డి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు బొమ్మాపూర్ మాజీ సర్పంచ్ ఓటేటి పద్మ రవీందర్ రెడ్డి సూరారం మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి మంథని నియోజకవర్గం బీసీ అధ్యక్షురాలు గీతాబాయి, రైతులు పాల్గొన్నారు.

వడ్డెర కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలి

జిల్లా వడ్డెర సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లేపురవి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వడ్డెర కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లేపు రవి, పట్టణ అధ్యక్షుడు మిరియాల మల్లయ్య లు అన్నారు. వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో వడ్డెర కులస్తుల జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అల్లెపు రవి మాట్లాడుతూ... ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న వడ్డెర కులస్తుల బ్రతుకులు మారడం లేదని వడ్డెర కులస్తులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని,ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో వడ్డెర కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బత్తుల రవి, ఉపాధ్యక్షుడు గ్రంధం విజేందర్, జిల్లా కన్వీనర్ గంధం రవి, గణపురం మండల అధ్యక్షుడు శివరాత్రి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

బాల్య స్నేహ బంధానికి ప్రతిబింబం శ్రీనివాస్‌రెడ్డి

- స్నేహితుడి కూతురి చికిత్సకు రూ.25వేల ఆర్థిక సాయం

- ఆదర్శంగా నిలుస్తున్న ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత

నవతెలంగాణ-రాయపర్తి



ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడంతో పాటు కలిసి చదువుకున్న బాల్య స్నేహితుల కుటుంబాలను ఆదుకుంటూ స్నేహ బంధానికి ప్రతి బింబంగా ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి నిలుస్తున్నాడు. మండల కేంద్రానికి చెందిన చిత్రకారుడు (ఆర్టిస్ట్) ఎండి యూసఫ్ జీవనశైలి నాడు విరిసిన ఇంద్రధనస్సు వలె ఉండేది. అందరితో ఆప్యాయంగా ఉంటూ చిత్రకారుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. కాలక్రమేనా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ఫ్లెక్సీలు రావడంతో అతడి కుంచె చిన్నబోయింది. కుటుంబ భారాన్ని మోస్తూ ఇబ్బందులకు గురవుతున్నాడు ఇదే క్రమంలో యూసుఫ్ పెద్ద కుమార్తె అనారోగ్యానికి గురికావడంతో అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి స్నేహితుడి కూతురి చికిత్స కోసం రూ. 25వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకోవడం తన బాధ్యత అని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే చిత్రాలు గీసిన చిత్రకారుడు యూసుఫ్ కుటుంబానికి తమ స్నేహితుల బృందం ఎప్పుడు అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్‌నాయక్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా, కోల సంపత్, నేతవత్ శ్రీధర్, దేదావత్ ఉపేందర్, గట్టు ప్రవీణ్, కోట బిక్షపతి, ఎండి హుస్సేన్, సల్మాన్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలలో గెలుపోటములు సహజం

ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

రాఘవరెడ్డి, అల్లం బాలకిషోర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-గీసుగొండ



క్రీడలలో గెలుపోటములు సహజమని ఓటమితోనే గెలుపు సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. గెలుపొందిన జట్లకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలకు రాణించి చదువుకున్న పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం క్రీడల పట్ల సదుద్దేశంతో ఉందని ఆయన అన్నారు. 50 ఎకరాల్లో స్పోర్ట్స్ జోన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రముఖ సామాజికవేత్త అల్లం బాలకిశోర్‌రెడ్డి, వెంకట్రెడ్డి, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ, ఖోఖో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ కన్వీనర్ వీరగోని రాజ్కుమార్, వరంగల్ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కైలాసాద్రవ్, హెచ్ఎం పట్టాభి, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్, ఏనుగుల సాంబరెడ్డి, దూపాకి సంతోష్, పీఈటీలు కోట రాంబాబు, స్వప్న, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విజేతలు..

మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు అట్ట హాసంగా శనివారం ముగిసాయి. పురుషుల విభాగంలో ప్రథమ బహుమతి వరంగల్ జట్టు కైవసం చేసుకోగా.. ద్వితీయ స్థానం రంగారెడ్డి, తతీయ స్థానం హైదరాబాద్ ,ఆదిలా బాద్ జట్లులు నిలిచాయి. మహిళల విభాగంలో ప్రథమ బహుమతి రంగారెడ్డి కైవసం చేసుకోగా. ద్వితీయ స్థానంలో మహబూబ్ నగర్, తృతీయ స్థానంలో నల్గొండ,హైదరాబాద్ నిలిచాయి.

కోనారెడ్డి చెరువు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట



వ్యవసాయాన్ని పండుగ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు అన్నారు శనివారం వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు తూము నీటిని రైతుల కోసం వారు విడుదల చేశారు అనంతరం వారు స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఈ సంవత్సరం సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షాపాతం నమోదై వర్షాలు సమృద్ధిగా కురవడంతో రాష్ట్రంలోని జలాశయాలన్నీ నీటితో నిండుగా ఉండి నిండుకుండలా కళకళలాడుతున్నాయన్నారు ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడంతో కరెంట్ సమస్య లేకపోవడం, సన్నాలకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు 500/- బోనస్ ఇస్తుండడం, రెండు లక్షల రైతు రుణమాఫీ రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం ఎకరాకు 12000 /- కి పెంచడం పై రబీ సాగు పై రైతుల్లో ఆశలు చిగురించా యన్నారు. దాంతో రైతులు ఈ ఏడాది రబీ సాగుకు ఎప్పుడు లేనంతగా రైతులు సిద్ధమవుతున్నారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.

ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎస్ఆర్‌నగర్‌లో ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఏనుమాముల సిఐ రాఘవేందర్ తెలిపారు. శుక్రవారం ఎస్ ఆర్ నగర్‌లోని సర్వేనెంబర్ 195లోని 150గజాల ప్రభుత్వ భూమిలో పల్లకొండ చందు, ముక్తార్ పాషా అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మొరం పోసి చదును చేశారు. ఈ విషయంపై వరంగల్ గిర్దావర్ కృష్ణమూర్తి ఫిర్యాదు చేయగా చందు, ముక్తార్ పాషాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాఘవేందర్ తెలిపారు.

జిల్లాస్థాయి షటిల్, క్యారమ్స్ పోటీలు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి షటిల్, క్యారమ్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 13న సాయంత్రం అప్పల్రావుపేట గ్రామ సమీపంలోని ఓ టౌన్ షిప్ ఆవరణలో ప్రారంభించబడుతాయన్నారు. షటిల్ డబుల్స్ పోటీల్లో మొదటి స్థానం సాధించిన విజేతలకు రూ.8016, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.5016, షీల్డ్, క్యారమ్స్ డబుల్స్ మొదటి బహుమతి రూ. 5016, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ. 3016, షీల్డ్, షటిల్, క్యారమ్స్‌లో ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు, పారితోషికం అందించ బడుతుందన్నారు. ఎంట్రీ ఫీజు డబుల్స్ రూ.300, ట్రైనింగ్ ప్లేయర్స్, అకడమిక్ ప్లేయర్స్ కి అవకాశం లేదని, ఎంపైర్లదే తుది నిర్ణమన్నారు.

స.హ చట్టం క్యాలెండర్ ఆవిష్కరించిన కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ మల్హర్ రావు/కాటారం

భూపాలపల్లి జిల్లా కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి కాటారం పోలీస్ డిఎస్పీ ఛాంబర్ లో శనివారం యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ (యు.ఎఫ్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారు ఉండాలని, అవినీతి లేని సమాజం నిర్మించాలని సమాచార హక్కు చట్టం ప్రజల చేతులు వజ్రాయుధంగా పనిచేస్తుందని ప్రజలందరూ ఉపయోగించు కోవాలని గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా అవినీతి ఎక్కడ జరిగిందో సమాచార హక్కు చట్టం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, అధికారులు జవాబిదారితనంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ సభ్యులు భూఢిద రాజ సమ్మయ్యగౌడ్ రామస్వామి, దుర్గం సాగర్,పాగే సుధాకర్ పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ములుగు



బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి రవీందర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం ములుగు జిల్లాలోని బీసీ సంక్షేమ భవనంలో స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న 218వ జయతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్నా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు గండికోట వెంకటాస్వామి పాల్గొని మాట్లాడుతూస్వాతంత్ర్య ఉద్యమాలు చేసి వడ్డెర జాతి ఉనికిని చాటుకున్న గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న అని, నేటి తరాలకు ఆయన ఆదర్శ ప్రాయుడని కొనియాడుతూ, నేటికైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గుర్తించినందుకు కతజ్ఞతలు తెలుపుతూ, ఇకనైనా వడ్డెరులకు, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో సరైన ప్రాతినిధ్యం కల్పించి వడ్డెరులను సంచారజాతి జాబితాలో కలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు జిల్లా ప్రధాన కర్యదర్శి గొల్లేన సారంగపాణి, జిల్లా కార్యదర్శి గొల్లేన వెంకటేశ్ , జిల్లా సలహాదారు పాండురంగా ములుగు మండల అద్యక్షులు గొల్లేన సంతోష్, వడ్డెర సంఘం నాయకులు అల్లెపు రాజు, పల్లపు రాజు, గండికోట సిద్దు, సుర కొమ్మలు,అల్లేపు సందీప్,సాంబయ్య, ఆల్లేపు శివలింగం తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన కొట్టేపాక మనీలా ఇటీవలే అనారోగ్య కారణంగా మృతి చెందగా శనివారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ వారి నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి మంత్రి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, పిఎస్ఎస్ చైర్మన్ చిక్కుల రాములు ,జిల్లా అధికార ప్రతినిధి కుమార్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్‌చారి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆ డీలర్ మాకొద్దు.?

సకాలంలో రేషన్ ఇవ్వడం లేదు

ఆందోళనలో లబ్ధిదారులు

నవ తెలంగాణ మల్హర్ రావు/కాటారం

ఆ రేషన్ డీలర్ మాకొద్దు,సకాలంలో రేషన్ ఇవ్వడంలేదని,వెంటనే కొత్త డీలర్ ను పెట్టాలని లబ్ధిదారులు సంబంధించిన అధికారులకు, ప్రభుత్వానికి లబ్ధిదారులు ఆందోళన చేపట్టి విజ్ఞప్తి చేసిన సంఘటన కాటారం మండలంలోని శంకరంపల్లి శనివారం చోటుచేసుకుంది. లబ్ధిదారుల పూర్తి కథనం ప్రకారం శంకరంపల్లి గ్రామంలో నెహ్రు నాయక్ అనే డీలర్ నిత్యం మద్యం సేవిస్తూ ప్రభుత్వం నిరుపేదలకు అందించే రేషన్ బియ్యం సకాలంలో అందించకుండా రేపు మాపు అంటూ సమయం దాటాక నల్ల మార్కెట్ లో బియ్యం అమ్ముకుంటూ లబ్ధిదారులకు ఎగనామం పెడుతున్నట్లుగా వాపోయారు.ఇదేమిటని ప్రశ్నిస్తే మీకు దిక్కున్నచోట చెప్పుకొండని అంటున్నట్టుగా తెలిపారు.

ప్రశాంతమైన వాతావరణంలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రశాంతమైన వాతావరణంలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు నిర్వహించినట్లు శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్, జిల్లా ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్ లోయర్ పరీక్షలు నిర్వహించ మనీ. ఉదయం నిర్వహించిన డ్రాయింగ్ లోయర్ పరీక్ష లో 148 మంది దరఖాస్తు చేసుకోగా 98 మంది హాజరైనట్లు 50 మంది గైర్హాజరు అయ్యారని, డ్రాయింగ్ అయ్యర్ విభాగంలో 58 మంది దరఖాస్తు చేసుకోగా 45 మంది హాజరైనట్లు 13 మంది గైర్హాజరైనట్లు. టైలరింగ్ ఎంబ్రాయిడరీ లోయర్ విభాగంలో 33 మంది దరఖాస్తు చేసుకోగా 16 మంది హాజరైనట్లు 17 మంది గైర్హాజరైనట్లు, మధ్యాహ్నము 148 మంది దరఖాస్తు చేసుకోగా 90 మంది విద్యార్థులు హాజరైనట్లు 58 విద్యార్థులు గైర్హాజరైనట్లు, డ్రాయింగ్ అయ్యర్ విభాగంలో 58 మంది దరఖాస్తు చేసుకోగా 44 మంది హాజరైనట్లు 14 మంది గైర్హాజరైనట్లు టైలరింగ్ ఎంబ్రాయిడరింగ్ విభాగంలో 33 మంది దరఖాస్తు చేసుకోగా 16 మంది హాజరైనట్లు 17 మంది గైర్హాజరు అయినట్లు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు వారు తెలిపారు.

కల్లుగీత కార్మికులు ఐకమత్యంగా ఉండాలి

పసర సిఐ రవీందర్

అక్రమంగా తాటి చెట్లు నరికితే కేసులు తప్పవు

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట



కల్లుగీత కార్మికులంతా ఐక్యమత్యంతో ఉండాలని పసర పోలీస్ స్టేషన్ సిఐ రవీందర్, ఎస్ఐ కమలాకర్, అన్నారు. శనివారం పసర పోలీస్ స్టేషన్ ఆవరణలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జక్కు రాజు అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ రవీందర్, ఎస్ఐ కమలాకర్‌లు హాజరై క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. కల్లుగీత వృత్తిని ప్రతిబింబించేలా క్యాలెండర్ ఉందని గౌడ కులస్తులు అందరూ ఐకమత్యంతో ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే తమను సంప్రదించాలన్నారు. గీత కార్మికుల సమస్యలపై వారు స్పందిస్తూ చట్ట వ్యతిరేకంగా ఎవరైనా తాడిచెట్లు నరికినచో వారిపై చట్టరీత్యా చర్యలుతీసుకుంటామని అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్తులందరికీ వ్యాపార అభివద్ధి కోసం బైకులు ఇవ్వాలని, ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా అందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని వృత్తి పింఛన్లు 50ఏండ్లు నిండిన గీత కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రూ.4వేలు ఇవ్వాలని, ఏజెన్సీ పేరుతో రద్దయిన సొసైటీలను పునరుద్ధించాలన్నారు. కార్యక్రమంలో దొనికల రాఘవులు. బైరివిక్రమ్, వత్సవాయి సారయ్య , కాసగాని స్వామి, గండు రాంబాబు, జక్కు బిక్షపతి, బొమ్మగాని జగదీశ్వర్, పూజారి సారంగంగౌడ్ బుర్ర వెంకన్నగౌడ్ దొనికల దామోదర్, కక్కర్ల మహేష్, మెరుగు సుధాకర్, అన్నపురం ఉపేందర్, దొనికల మల్లికార్జును, 30 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం

నవ తెలంగాణ టేకుమట్ల



ఈరోజు టిపిసిసి చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకన్న పిలుపుమేరకు టేకుమట్ల మండల కేంద్రంలో గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి చిత్ర పటానికి చేనేత కార్మికుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.నిన్నటి రోజున ముఖ్యమంత్రి వర్యులు తెలంగాణ నేతన్న పొదుపు పథకం ,తెలంగాణ నేతన్న భరోసా పథకం ,తెలంగాణ నేతన్న భద్రతా పథకం, జీవో నంబర్ 3 ద్వారా 163 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిన సందర్భంగా టేకుమట్ల చౌరస్తాలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు మాచర్ల మహేందర్ ,వారి కార్యవర్గం, చేనేత కార్మికుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు ఆడెపు సంపత్ పాల్గొనీ చేనేత కార్మికులకు ఇంత మంచి పథకాలు ప్రకటించినందుకు గాను ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి, చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు తెలంగాణ చేనేత కార్మికుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మూతబడిన ఆర్టీసీ స్కూటర్ పార్కింగ్

అవస్థలు పడుతున్న ప్రయాణికులు

పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

ముడుపుల బాటలో టెండర్ దారుడు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ఏటూరునాగారం బస్టాండ్ ఆవరణలోని స్కూటర్ పార్కింగ్ మూతపడడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రెండు వారాల నుంచి మూతపడినా పక్కనే ఉన్న ఆర్టీసీ అధికారులకు కనీసం చీమకుట్టినట్లు కూడా లేదు. గత ఏడాది వెహికల్ పార్కింగ్ ఏర్పాటుకు టెండర్ నిర్వహించారు. ఆర్టీసీలో పనిచేసే వ్యక్తులకు టెండర్లలో పాల్గొనే అవకాశం లేదు. దాంతో ఆర్టీసీలో గతంలో కండక్టర్గా పనిచేసి రిటైర్డ్ అయిన సత్యం అనే వ్యక్తి వెహికల్ పార్కింగ్ టెండర్ను దక్కించుకున్నాడు. కాగా సత్యం నేరుగా పార్కింగ్ను నిర్వహించకుండా అతడు మరో వ్యక్తికి కొంత గుడ్‌విల్ తీసుకొని లీజుకుఇచ్చాడు. గత నెల డిసెంబర్ 28 తో లీజుకు తీసుకున్న వ్యక్తి గడువు ముగిసింది. అయితే టెండర్ దక్కించుకున్న సత్యం రెన్యూవల్ కోసం ఆర్టీసీ అధికారులను సంప్రదించాలి. గ్రేస్ సమయం కోసం దరఖాస్తు చేసుకోవాలి. కానీ అదేమీ లేకుండానే లీజుకు తీసుకున్న వ్యక్తుల వద్ద గుడ్ విల్ ఇస్తేనే ఈ టెండర్ను రెన్యువల్ చేపిస్తానని టెండర్‌దారుడు వారికి చెప్పడంతో లీజ్‌దారుడు దానికి ఒప్పుకోలేదు. దాంతో స్కూటర్ పార్కింగ్ షెడ్డు మూతపడింది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు, ఇతర వ్యక్తులు వాహనాలను బస్టాండ్ ఆవరణలోనే వాహనాలను నిలిపివేయడంతో ఆర్టీసీ బస్సులకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ప్రయాణికులతో పాటు ఆర్టీసీ సిబ్బంది కూడా అనేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ డీఎం, ఆర్టీసీ ఆర్ఎంలు సమస్యను కలగజేసుకుని పార్కింగ్ షెడ్ తెరిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



సీఎంకు 'పైడాకుల' ధన్యవాదాలు

నవతెలంగాణ-ములుగు

మంత్రి దనసరి సీతక్క ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయగా రెండు గంటల పాటు ఆదివాసీల సమస్యల గురించి క్షుణ్ణంగా ఆదివాసీ ప్రాంతాల సమస్యలు విని తక్షణమే ఆదివాసీ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన రేవంత్‌రెడ్డికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు

స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు ఉంటాయనీ, కార్యకర్తల మధ్య విభేదాలు ఉంటే అధిష్ఠానం దష్టికి తీసుకురావాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండాలన్నారు. ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకోవాలని, మండల అధ్యక్షులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో చిన్న సమస్యలు ఉంటే గ్రామంలో కూర్చొని పరిష్కరించాలి. స్థానిక ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వడం జరుగుతుందని, సీనియర్లు, జూనియర్‌లు అందరూ కలిసికట్టుగా పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు.

బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో ముందస్తుగా శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ వాల శశిధర్‌రావు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.